ప్రజాశక్తి

గురువారం 27 జులై 2023

8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

పెట్టుబడి సాయంలో కోత

- 54 వేల మంది రైతులకు నిలిపివేత
- నేటి నుంచి పిఎం కిసాన్ నిధులు జమ

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

పిఎం (ప్రధానమంత్రి) కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వం రైతుకు చేస్తున్న పెట్టుబడి సాయంలో కోత పెడుతోంది. ఇ-కెవైసి కాలేదని షరతుతో సాయం సంఖ్యను తగ్గిస్తోంది. ఈ ఏడాది మేలో రైతు ఖాతాలో వేయాల్సిన తొలిదశ పెట్టుబడి సాయం రూ.2 వేలు గురువారం నుంచి జమచేయనుంది. అనకాపల్లి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో యాక్టివ్ రైతులు 3,54,464 మంది ఉన్నారు. వీరిలో 2,99,553 మంది రైతులు ఇ-కెవైసి చేసుకున్నారు. పిఎం కిసాన్ సాయానికి, ఇ-కెవైసికి కేంద్రం ముడిపెట్టింది. దీంతో ఇ-కెవైసి చేసుకోలేని 54,911 మంది రైతులకు పిఎంకిసాన్ సాయం అందకుండాపోతుంది. వైఎస్ఆర్ రైతు భరోసా కింద రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.7,500 చొప్పున రైతుకు చెల్లిస్తోంది. రెండువేలు చొప్పున మూడు దఫాలుగా రూ.6 వేలు పెట్టుబడి సాయం కింద 2019 ఫిబ్రవరి నుంచి కేంద్ర ప్రభుత్వం ఇస్తోంది. 2019 నాటికివున్న డేటా ఆధారంగా కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం ఇస్తోంది. తరువాత భూముల క్రయవిక్రయాలు జరిగిన రైతుల వివరాలను పరిగణనలోకి తీసుకోవడంలేదు. జిఎస్‌టి, ఆదాయపన్ను చెల్లించిన వారికి, కౌలురైతులకు పిఎం కిసాన్ పథకం వర్తింపచడంలేదు.

పిఎం కిసాన్ కింద పెట్టుబడి సాయంలో విధిస్తున్న ఆంక్షలతో రైతు భరోసా సాయం పొందుతున్న రైతులందరూ కిసాన్ సాయానికి అర్హత కోల్పోతున్నారు. రైతు భరోసా కింద రాష్ట్ర ప్రభుత్వం వేసిన తొలి విడతలో అనకాపల్లి జిల్లాలో 2.59 లక్షల మంది రైతులు లబ్ధిపొందారు. పిఎం కిసాన్ సాయంలో జిల్లాలో 1.82 లక్షల మంది అర్హతపొందారు. ఇదే పరిస్థితి మిగిలిన జిల్లాల్లో ఉంది. రైతు భరోసా లబ్ధిదారులందరికీ పిఎం కిసాన్ నిధులు కేంద్ర ప్రభుత్వం ఇవ్వడంలేదు. ఫలితంగా మూడు జిల్లాల్లో 54,911 మంది పిఎం కిసాన్ సాయానికి దూరంకానున్నారు. అనకాపల్లి జిల్లాలో యాక్టివ్ రైతులు 2,12,367 మందిలో 1,82,788 (86శాతం) మంది, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 1,21,207 మంది రైతులకు 99,781(82శాతం) మంది, విశాఖపట్నం జిల్లాలో 20,890 మంది రైతులకు 16,984 (81శాతం) మంది ఇ-కెవైసి చేసుకున్నారు. వీరికి పిఎం కిసాన్ సాయం అందనుంది. ఇంకా ఇ-కెవైసి చేసుకోలేని అనకాపల్లి జిల్లాలో 29,579 మంది, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 21,426 మంది, విశాఖపట్నం జిల్లాలో 3,906 మంది రైతులకు కేంద్రం సాయం ఇవ్వడంలేదు.

నేడు పాఠశాలలకు సెలవు

ప్రజాశక్తి ,ఎంవిపి కాలనీ : విశాఖ నగరంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ, భారత వాతావరణ శాఖ సూచనల మేరకు నగరవ్యాప్తంగా ఉన్న పాఠశాలకు గురువారం విశాఖపట్నం జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని పాఠశాలల హెచ్ఎంలు, ప్రిన్సిపల్స్, కరస్పాండెంట్స్, విద్యా సంస్థల యాజమాన్యాలు సెలవుదినంగా పాటించాలని జిల్లా విద్యాశాఖాధికారి బుధవారం రాత్రి ఒక ప్రకటన విడుదలచేశారు.

మురా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని...

2న చలో విజయవాడ

సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌కెఎస్‌వి.కుమార్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : మురా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 2న విజయవాడలో చేపట్టే రాష్ట్రస్థాయి ధర్నాకు విశాఖపట్నం జిల్లా నుంచి అధిక సంఖ్యలో మురా కార్మికులు హాజరై విజయవంతం చేయాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ విజ్ఞప్తి చేశారు. జగదాంబ సమీపంలోని సిఐటియు కార్యాలయంలో బుధవారం విశాఖ జిల్లా మురా కార్మికుల సదస్సు నిర్వహించారు. టి.పైడిరాజు అధ్యక్షతన జరిగిన సదస్సులో కుమార్ మాట్లాడుతూ, వందల సంవత్సరాల నుంచి మురా కార్మికులు కాయకష్టంతో పనిచేస్తూ, ప్రభుత్వ ఆస్తులను పెంచుతున్నారని, ప్రజలకు సంబంధించిన నిత్యవసర వస్తువులు సరఫరాలో మురా కార్మికులదే ప్రధాన భూమిక పోషిస్తున్నారని తెలిపారు. అటువంటి మురా కార్మికులకు సమగ్ర చట్టం లేకపోవటం అన్యాయం అన్నారు. పిఎఫ్, ఇఎస్ఐ, బీమా సదుపాయాలు లేవన్నారు. మురా కార్మికులు అర్ధాంతరంగా మరణించినా, అనుకోని ప్రమాదం జరిగి వికలాంగులైనా వారి కుటుంబాలు అనాథలుగా మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. 60 సంవత్సరాల దాటిన మురా కార్మికులు పనిచేయలేకపోతున్నారని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో మురా కార్మికులను ఆదుకోవటానికి సమగ్ర చట్టం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. సమగ్ర చట్టం సాధించడం కోసం మురా కార్మికులు పోరాటం చేయక తప్పదన్నారు. విశాఖ జిల్లా మురా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి ఎం.సుబ్బారావు మాట్లాడుతూ, సమగ్ర చట్టం సాధన కోసం ఆగస్టు 17న విశాఖ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా చేయనున్నట్లు తెలిపారు. యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వై.రాజు మాట్లాడుతూ మురా కార్మికులు ఐకమత్యంగా ఉండాలని, సమస్యల పరిష్కారం కోసం చైతన్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అప్పలరాజు, పెద్ద సంఖ్యలో మురా కార్మికుల పాల్గొన్నారు.

విశాఖ పోర్టును సందర్శించిన ట్రైనీ ఐఎఎస్‌లు

▶ వార్త 2లో..

కెకె.లైన్‌లో డిఆర్ఎం తనిఖీ

▶ వార్త 2లో..

టిడిపి మహాచైతన్య రథం ప్రారంభం

▶ వార్త 2లో..

తూర్పు నౌకాదళంలో కార్గిల్ విజయ్ దివస్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : కార్గిల్ విజయ్ దివస్ 24వ వార్షికోత్సవం సందర్భంగా తూర్పు నౌకాదళ కమాండ్ ఆధ్వర్యాన దేశం కోసం పోరాడి ప్రాణాలర్పించిన వీర జవాన్లకు నివాళు లర్పించింది. వైస్ అడ్మిరల్ సంజయ్ వాత్సయన్ విశాఖపట్నంలోని 'విక్టరీ ఎట్ సీ' వార్ మెమోరియల్ వద్ద పుష్ప గుచ్ఛం ఉంచి కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న వీర జవాన్లకు బుధవారం నివాళులర్పించారు. ఆయనతో పాటు నేవీ ఫౌండేషన్ వైస్ అడ్మ్ వీకే నంబార్ (రిటైర్డ్), జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ, జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి సత్యానందం వార్ మెమోరియల్ వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచారు.

కార్గిల్ యుద్ధవీరులకు నివాళులర్పిస్తున్న సంజయ్ వాత్సయన్

వన్‌టౌన్‌లో రోడ్డుపైకి చేరిన మురుగు నీటిలో నడిచి వస్తున్న విద్యార్థులు

వాన జోరు.. జనం బేజారు..

- నీటమునిగిన టౌన్ కొత్తరోడ్డు ప్రాంతం
- గంటల పాటు నిలిచిపోయిన వాహన రాకపోకలు
- నగరం అంతటా ఇదే సీను..

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఎడతెరిపిలేని వర్షాలతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ కాస్త తెరిపిస్తూ మధ్యాహ్నం లేదా సాయంత్రం పెద్ద ఎత్తున హోరువాన కురియడంతో విశాఖ నగరంలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయంగా మారి పోతున్నాయి. గడిచిన మూడు రోజులుగా ఇదే పరిస్థితి నగరం అంతటా కనిపిస్తోంది. బుధవారం మరింత వేగంగా గాలులు, హోరు వానతో నగరం పూర్తిగా నీటమునిగింది. దిగువ, లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయిపోయాయి. టౌన్ కొత్త రోడ్డు, సీ హార్స్ జంక్షన్, పూర్ణామార్కెట్, ఎంవిపి కాలనీలోని పలు రహదారుల్లో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. టౌన్ కొత్తరోడ్డు, సీ హార్స్ జంక్షన్ మొత్తం అంతా సాయంత్రం 5 గంటలకు సముద్రం తలపించేలా నీటితో నిండిపోయింది. ఎక్కడికక్కడే వాహనాలన్నీ నిలిచిపోవడంతో ట్రాఫిక్ రద్దీ తీవ్రతరమైంది. ఆటోలు, కార్లు, బస్సులు, ద్విచక్రవాహనాలు నీట మునిగాయి. చాలాసేపటికి గానీ పరిస్థితి సాధారణ స్థితిలోకి రాలేదు. పోలీసులు రంగ ప్రవేశం చేసి వాహన రాకపోకలు జరిగేలా ప్రయత్నించినా కొద్ది గంటల వరకూ సాధ్యపడలేదు. మరో 2 రోజుల పాటు ఇదే తరహాలో వర్షాలు కురుస్తాయని విశాఖపట్నం వాతావరణ శాఖ బుధవారం రాత్రి బులెటిన్ విడుదల చేసింది. ఎక్కడికక్కడే

మిగతా 2లో..

కాన్వెంట్ జంక్షన్‌లో వంతెన కింద చేరిన నీటిలో వస్తున్న వాహనదారులు

మొదటి పేజీ తరువాయి..

వాన జోరు.. జనం బేజారు...

చర్యలు తీసుకుని ప్రజలు సురక్షితంగా ఇళ్లకే పరిమితం కావాలని, విద్యుత్ స్తంభాల వద్దకు, నీటి చెరువుల వద్దకు వెళ్లకూడదని, పాడుబడిన భవనాల్లో నివాసం ఉండకూడదని హెచ్చరికలు జారీచేసింది.

వలస నేతలతోనే ఈ దుస్థితి : వాసుపల్లి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : వలస నాయకులను నెత్తి మీద పెట్టుకోవడం వల్లనే తమకు ఈ పరిస్థితి వచ్చిందని దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. జ్ఞానాపురం ఎర్నిమాంబ ఆలయం నుంచి లారీ స్టాండ్ వరకు ఉన్న సర్వీసు రహదారిలో బిటి రోడ్డుకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తాను ఏ పార్టీ తరపున పోటీ చేస్తానని ప్రశ్నిస్తూ నియోజవర్గంలో పోస్టర్లు అతికించారని చెప్పారు. ఈ పోస్టర్లను ఎవరు అతికించారన్నది అప్రస్తుతం అన్నారు. 2024 ఎన్నికలు దగ్గర పడుతున్నందున ఇటువంటి పనులు సహజమన్నారు. రాష్ట్రంలో వైసిపి చాలా బలమైన పార్టీగా ఉందని తిరిగి అధికారంలోకి రావడం తథ్యమని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో తాను అదే పార్టీ తరపున పోటీ చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ విషయాన్ని పలుమార్లు బహిరంగంగా చెప్పారని, వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌ఛార్జి వై.వి సుబ్బారెడ్డి కూడా పలు సభల్లో చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. దీనిని జీర్ణించుకోలేక కొంత మంది ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, వైసిపి నాయకులు శ్రీధర్, వి.వేలంగణిరావు, రాజాన శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎయులో న్యాయ అవగాహన సదస్సు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఆంధ్ర యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలోని డాక్టర్ వైవిఎస్.మూర్తి ఆడిటోరియంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన బుధవారం ర్యాగింగ్ యాక్ట్-1997పై ప్రత్యేక న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎంవి.శేషమ్మ మాట్లాడుతూ, ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులకు జైలు శిక్ష, జరిమానా ఉంటాయని తెలిపారు. ర్యాగింగ్‌కు పాల్పడి బంగారు భవిష్యత్తు పాడుచేసుకోవద్దని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జి.శశిభూషణరావు, ప్రొఫెసర్ ఎ.ప్రసాద్, పాల్గొన్నారు.

కోలా గురువులుకు అభినందనలు

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : విశాఖపట్నం జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చెర్మన్‌గా, వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన కోలా గురువులును బుధవారం మద్దిలపాలెంలోని పార్టీ కార్యాలయంలో పలువురు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు. తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల, డిసిఎంఎస్ చైర్‌పర్సన్ పల్లా చిన్నతల్లి, రాష్ట్ర అదనపు కార్యదర్శులు మొల్లి అప్పారావు, కృష్ణం రాజు, పార్టీ జోనల్ ఇన్‌ఛార్జి అల్లంపల్లి రాజబాబు, మారుతీ ప్రసాద్, కార్పొరేటర్లు కొఠారి అనీల్‌కుమార్‌రాజు, కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్, ఉమ్మడి స్వాతి దాస్, అక్కరమాని రోహిణి, మువ్వల లక్ష్మి, సురేష్, అప్పరి శ్రీవిద్య, గిరిబాబు తదితరులు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

కెకె.లైన్‌లో డిఆర్‌ఎం తనిఖీ

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ బుధవారం కోరాపుట్-కొత్తవలస లైన్ మధ్య 2వ రోజు తనిఖీని కొనసాగించారు. కోరాపుట్, భేజా, అరకు, బొర్రగుహలు, శివలింగాపురం తదితర రైల్వే స్టేషన్లలోని రైల్వే సంస్థలను, సొరంగాలు, ప్రధాన వంపులు, నిర్మాణంలో ఉన్న డబ్లింగ్ పనులను పరిశీలించారు. ట్రాక్, వంపులు, వంతెనలు, పాయింట్లను తనిఖీ చేసేందుకు సెక్షన్‌లో విండో ట్రైలింగ్ తనిఖీ నిర్వహించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ కెడి.రావు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

విశాఖపట్నం పోర్టును సందర్శించిన ట్రైనీ ఐఎఎస్‌లు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : స్టడీ టూర్‌లో భాగంగా పదిమంది సభ్యుల ట్రైనీ ఐఎఎస్‌ల బృందం విశాఖపట్నం పోర్టు అధారిటీని బుధవారం సందర్శించింది. విశాఖపట్నం పోర్టు అధారిటీ డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్‌దూబే ట్రైనీ ఐఎఎస్‌ల బృందానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోర్టులో జరుగుతున్న ఎగుమతి, దిగుమతి కార్యకలాపాలు, అభివద్ధి పనులు, యాంత్రికరణ, ఆధునికీకరణ, పర్యావరణ పరిరక్షణ కోసం చేపడుతున్న కార్యకలాపాలు, కవర్డ్ స్టోరేజీ యార్డు నిర్మాణం, సోలార్ పవర్, క్రూయిస్ టెర్మినల్ నిర్మాణం వంటి పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ట్రెయినీ బృందానికి వివరించారు.

'ఆంతే 2023' పోటీ పరీక్షకు దరఖాస్తులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ : జాతీయస్థాయిలో స్కాలర్ షిప్ సాధించే దిశలో నిర్వహించే ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ (ఆంతే -2023) పోటీ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్టు సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్, బిజినెస్ హెడ్ పింకు ప్రసాద్ తెలిపారు. ద్వారకానగర్‌లోని ఆకాశ్ మెయిన్ బ్రాంచ్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా దాదాపు 20 లక్షల మంది ఈ పరీక్షకు ఏటా హాజరవుతారని తెలిపారు.అక్టోబర్ 7- 15 మధ్య ఆన్‌లైన్‌లో, అక్టోబర్ 8, 15 తేదీలలో ఆఫ్ లైన్‌లో పరీక్ష నిర్వహించనున్నట్టు తెలిపారు.

మౌలిక, ఆధునిక పరిజ్ఞానంపై అవగాహన ఒప్పందం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : జివిఎంసి, యుఎస్ఎలోని ఇండియానా రాష్ట్రం కార్మేల్ నగరం కలిసి మౌలిక సదుపాయాలు, ఆధునిక పరిజ్ఞానంపై ముందుకు వెళ్ళడానికి పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. బుధవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జూమ్ యాప్ ద్వారా నగర మేయర్, కమిషనర్ సిఎం సాయికాంత్‌వర్మ, యుఎస్ఎ ఇండియానా రాష్ట్రంలోని కార్మెల్ నగరం మేయర్ జేమ్స్ బ్రెయినార్డ్‌తో వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, విశాఖ నగరం, కార్మెల్ నగరాల మధ్య విజ్ఞానము సాంస్కృతిక విలువలు, సామాజిక-ఆర్థిక అభివృద్ధి అందించేందుకు ఒకరి నుంచి ఒకరు సంప్రదాయాలు నేర్చుకునే విధంగా అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ, ఈ ఒప్పందంపై సంతకం చేయడంతో రెండు నగరాల్లో చరిత్రలో కొత్త అధ్యయనం ప్రారంభమవుతుందన్నారు.

టిడిపి మహా చైతన్య రథం ప్రారంభం

మహాచైతన్య రథాన్ని ప్రారంభిస్తున్న గండి బాబ్జీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : రాష్ట్రవ్యాప్తంగా టిడిపి నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా బుధవారం పూర్ణా మార్కెట్ దుర్గాలమ్మ గుడి వద్ద మహాశక్తి చైతన్య రథాన్ని టిడిపి దక్షిణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమని చెప్పారు. టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో మహిళలకు ఉద్దేశించిన పథకాల గురించి ఈ రథం ద్వారా ప్రజలకు తెలియజేస్తామన్నారు. మహిళాశక్తి మేనిఫెస్టోలో ఉన్న ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, దీపం, ఉచిత బస్సు ప్రయాణం పథకాలపై వాడవాడలా ప్రచారం చేస్తున్నామని, వాటిని ఖచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి మహిళా అధ్యక్షులు సర్వసిద్ధి అనంతలక్ష్మి, నాయకులు కేదారి లక్ష్మి, గనగళ్ళ సత్య, వి.తిరుమలాదేవి, వి.గాయిత్రి, ఫణికుమారి, పంపాన రాజ్యలక్ష్మి, పి.రాజేశ్వరి, డి.రామలక్ష్మి, మణెమ్మ, గౌరీ, బొచ్చా రామిరెడ్డి, సిఎం రమణ తదితరులు పాల్గొన్నారు.

పొలిటికల్ పార్టీలతో జెసి సమావేశం

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : డోర్ టూ డోర్ ఓటరు నమోదు వెరిపికేషన్ జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాధన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డోర్ టూ డోర్ ఓటరు నమోదు వెరిపికేషన్ జరుగుతున్న తీరుపై చర్చించారు. అన్ని పార్టీల నేతలు బిఎల్‌ఒలు కలసి క్షేత్ర పరిశీలనకు హాజరు కావాలని సూచించారు.

కోర్టు నోటీసు ప్రకటన
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడ
A/137/2023
in CC No. 247/2021 of
విశాఖపట్నం వినియోగదారుల వివాదాల కమీషన్-1
సదరు:
ది మేనేజింగ్ డైరెక్టర్(కార్పోరేట్ ఆఫీస్) బ్లూ స్టార్ లిమిటెడ్, ముంబాయి, మహారాష్ట్ర ...అప్పిలెంటు
మరియు
శ్రీమతి పులపర్తి రంగనాయకమ్మ వగైరాలు
...రెస్పాండెంట్లు
To, రెస్పాండెంట్ నెం. 2:
ది ఆథరైజ్డ్ సిగ్నెటరీ (డీలర్/సెల్లర్), దమయంతి ఇంజనీరింగ్ సిస్టమ్స్,రిజిష్టర్డు ఆఫీసు: డోర్ నెం. 52-10-41, పాత రేసపువానిపాలెం, CMR సెంట్రల్ దరి, విశాఖపట్నం-530013.
నోటీసు
పైన తెలిపిన రాష్ట్ర వినియోగదారుల అపిలెట్ కోర్టులో అప్పీల్‌దారు దాఖలు చేసిన అప్పీలు A/137/2023లో మీరు 2వ రెస్పాండెంట్ అయివున్నారు మరియు సదరు అప్పీలులో మీరు నోటీసులు అందుకోకుండా తప్పించుకుంటున్నారని, శ్రీ కమీషన్ వారు మీకు ఈప్రకటన ద్వారా నోటీసు జారీచేయు టకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు అప్పీలు **తేది. 03-08-2023**కు మీ యొక్క హాజరు నిమిత్తం యున్నది. కావున ఇందుమూలంగా మీకు తెలియ జేయునది ఏమనగా, మీరు పైన తెలిపిన రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ నందు **తేది. 03-08-2023**న **ఉ॥గం॥ 10.30 ని॥**లకు స్వయంగాగానీ లేదా మీ తరుపు న్యాయ వాది గారి ద్వారాగాని హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలియపరచవలెను. లేనిపక్షంలో పై నెంబరుగల అప్పీలు మీ పరోక్షమున తీర్మాణింతురని మీకు తెలియపరచడమైనది.
V.V. RAVI PRASAD, Advocate
#59A-8/7-10, Opp:Gurunanak Colony, Autonagar Road, Vijayawada. **Cell: 98666 33236**

IN THE HONOURABLE COURT OF DISTRICT CONSUMER REDRESSAL COMMISSION AT VISAKHAPATNAM
C.C.No. 92 / 2023
Between:
Sri Chattla Murali
. . . Complainant.
And:
I.G.K.Electrics., and Others
. . . Opposite Parties
NOTICE / SUMMONS
To
OP-1: I.G.K. Electrics,
Rep. by its Authorized Signatory,
Proprietor, Bgs Varma
Plot No. 502, 5th Floor,
MVV Karuna Apartments,
Daspalla Layout, Yendada,
Visakhapatnam-530045.
. . . . Opposite Parties 1
Please take notice that the above case was filed by the complainants against both of you for causing deficiency of service by the opposite parties and the same was stands posted to serve notice to you for your appearance. Both of you, therefore, required to appear either in person or through an advocate on **09-08-2023 at 10-30 A.M.** before the Hon'ble Commission, failing which both of you will be set ex-parte and the matter will be decided in your absence.
(By Order of the Commission)
Ch.MURALI, Complainant
S/o. Nagireddy,
D.No. 58-11-140/9, NAD Kotha Road, Visakhapatnam-9

ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA No: 92/2022
ఇన్
OS No:3/2022
సుద్దపల్లి గోవిందమ్మ మరియు ఒకరు
......వాదులు/పిటిషనర్స్
వర్సెస్
సుద్దపల్లి మహాలక్ష్మి అండ్ అదర్స్
... ప్రతివాదులు/రెస్పాండెంట్స్
To
1. సుద్దపల్లి మహాలక్ష్మి,భర్త లేటు పోతులూరయ్య.
2. సుద్దపల్లి వెంకటసాయి కిరణ్,
తండ్రి లేటు పోతులూరయ్య.
3. సుద్దపల్లి పద్మప్రియ,
తండ్రి లేటు పోతులూరయ్య
4. సుద్దపల్లి సాయి సతీష్,
తండ్రి లేటు పోతులూరయ్య. ప్రతివాదులు
1 టు 4 ల నివాసం,
డోర్ నెం. 11-21/A,శ్రమశక్తి నగర్,
చిన ముషిడివాడ, పెందుర్తి, విశాఖ పట్నంజిల్లా.
పై నెంబరు IAలో మరియు దావాలో మీకు IA నోటీసు లు మరియు దావా సమన్లు జారీ కానందున కోర్టువారు పేపరు పబ్లికేషన్ ఉత్తర్వు జారీ చేసినారు. కనుక మీరు తేది: 02-08-2023న ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరై మీ అభ్యంతరములు తెలుపవలసినది. లేని ఎడల మీ పరోక్షములో తీర్మానించబడునని తెలుసుకోవలసినది.
ఇట్లు
సి. హెచ్.నాగేంద్రము,
యం.సుకన్య,
వాదుల తరపు అడ్వకేట్స్,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

IN THE HON'BLE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A. 57/2022 in O.S.1104/2019
Between:
Pinagadi Suri Babu
...Petitioner/Plaintiff
And:
1) Pinagadi Venkata Rao
2) Pinagadi Tataji (died) & others
...Respondents/Defendants
NOTICE
To,
R-3: P. Lakshmi, W/o. Tataji,
Hindu, aged 55 years,
House wife, R/at D.No. 31-23-54,
Simhala Devidi, Allipuram,
Visakhapatnam-530004.
R-4: P. Sankara Rao, S/o. Tataji,
aged 32 years, Rest-do-.
R-5: P. Narasimha, S/o. Tataji,
aged 25 years, Rest-do-.
Please take notice that the above I.A.57/2022 in O.S.1104/2019, on the file of above Hon'ble Court is posted to **11-08-2023** for your appearance before the above Hon'ble V Addl. Junior Civil Judge Court, Visakhapatnam, at **10:30 A.M.,** either in person or through an Advocate. In case, if you fail to appear before the above Hon'ble Court on **11-08-2023** as stated above, the matter may be heard exparte.
(By Order of the Hon'ble Court)
Tennety Surya Bagavanulu
Tennety Padmavathi &
B. Chaya Kumari,
Advocates
14-36-12, Krishna Nagar,
Visakhapatnam-2

IN THE HON'BLE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A. 58/2022 in O.S.1104/2019
Between:
Pinagadi Suri Babu
...Petitioner/Plaintiff
And:
1) Pinagadi Venkata Rao
2) Pinagadi Tataji (died) & others
...Respondents/Defendants
NOTICE
To,
R-4: P. Sankara Rao, S/o. Tataji,
aged 32 years,
R/at D.No. 31-23-54,
Simhala Devidi, Allipuram,
Visakhapatnam-530004.
R-5: P. Narasimha, S/o. Tataji,
aged 25 years, Rest-do-.
Please take notice that the above I.A.58/2022 in O.S.1104/2019, on the file of above Hon'ble Court is poste0d to **11-08-2023** for your appearance before the above Hon'ble V Addl. Junior Civil Judge Court, Visakhapatnam, at **10:30 A.M.,** either in person or through an Advocate. In case, if you fail to appear before the above Hon'ble Court on **11-08-2023** as stated above, the matter may be heard exparte.
(By Order of the Hon'ble Court)
Tennety Surya Bagavanulu
Tennety Padmavathi &
B. Chaya Kumari,
Advocates
14-36-12, Krishna Nagar,
Visakhapatnam-2

IN THE HON'BLE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A. 59/2022 in O.S.1104/2019
Between:
Pinagadi Suri Babu
...Petitioner/Plaintiff
And:
1) Pinagadi Venkata Rao
2) Pinagadi Tataji (died) & others
...Respondents/Defendants
NOTICE
To,
R-3: P. Lakshmi, W/o. Tataji,
Hindu, aged 55 years,
House wife,R/at D.No. 31-23-54,
Simhala Devidi, Allipuram,
Visakhapatnam-530004.
R-4: P. Sankara Rao, S/o. Tataji,
aged 32 years, Rest-do-.
R-5: P. Narasimha, S/o. Tataji,
aged 25 years, Rest-do-
Please take notice that the above I.A.59/2022 in O.S.1104/2019, on the file of above Hon'ble Court is posted to **11-08-2023** for your appearance before the above Hon'ble V Addl. Junior Civil Judge Court, Visakha patnam, at **10:30 A.M.,** either in person or through an Advocate. In case, if you fail to appear before the above Hon'ble Court on **11-08-2023** as stated above, the matter may be heard exparte.
(By Order of the Hon'ble Court)
Tennety Surya Bagavanulu
Tennety Padmavathi &
B. Chaya Kumari,
Advocates
14-36-12, Krishna Nagar,
Visakhapatnam-2

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.P. 27/2023
Between :
Korada Anil Kumar,
S/o. Sri Korada Narayana Murthy,
Hindu, aged 50 years, R/at
D.No.4-60-6/1, 2nd Floor,
Lawson's Bay Colony,
Visakhapatnam-17
...Petitioner/Debtor
And:
Sri Kottakota Narayana Rao & 11 others
...Respondents/Creditors
PUBLIC NOTICE
The public is hereby informed that the above petitioner filed the above I.P.27/2023 on the file of the Hon'ble II Addl. Senior Civil Judge Court, at Visakhapatnam on 26-06-2023 to declare him as an insolvent and the matter stands posted to **14-08-2023** for hearing. So public are hereby informed that any objections can be raised in the above case before the Hon'ble Court on **14-08-2023** either in person or through an Advocate at **10:30 A.M.**
(By the Order of the Hon'ble II Addl. Senior Civil Judge Court, At Visakhapatnam)
Y.V. SUBBA REDDY
K.V. NAGAKUMARI,
Advocates
9-34-3, Pitapuram Colony,
Visakhapatnam.

నాడునేడు నిధులతో కాలేజీ అభివృద్ధి

- సరిపడా ఫర్నీచర్, మరుగుదొడ్లు కల్పన
- రక్షిత తాగునీటి సదుపాయం ఏర్పాటు
- మారనున్న జూనియర్ కళాశాల రూపురేఖలు

నాడు నేడు నిధులతో చేపడుతున్న ఫర్నిచర్ పనులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడునేడు నిధులు రూ.కోటి 26 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులతో కళాశాల రూపురేఖలు మారనున్నాయి. కాలేజీలోని తరగతి గదులు, ఇతరత్రా 23 గదుల్లో మూడింటిని ఇప్పటికే గ్రానైట్ పలకలతో చూడముచ్చటగా తయారు చేశారు.విద్యార్థినీ విద్యార్థులకు 21 మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు.

రక్షిత తాగునీటి సదుపాయం ఇప్పటికే అందుబాటులోకి తెచ్చారు. బెంచీలు, అవసరమైన ఇతర ఫర్నీచర్ ఏర్పాటు పనులు చురుగ్గా జరుగుతున్నాయి. విద్యుదీకరణ, పెయింటింగ్ పనులు చేపట్టనున్నారు. ఇటీవలే ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ సూర్యప్రసాద్ చూపిన చొరవతో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నట్లు పలువురు అధ్యాపకులు, సిబ్బంది తెలిపారు

పూర్తిస్థాయిలోసదుపాయాలు

నాడునేడు నిధులతో 700 మంది విద్యార్థులున్న జూనియర్ కళాశాలలో పూర్తిస్థాయిలో సౌకర్యాలను కల్పిస్తున్నాం. విద్యార్థులకు అవసరమైన బెంచీలు, తాగునీరు, ఇతర కనీస సౌకర్యాలు కల్పించనున్నాం.

సిహెచ్ సూర్యప్రసాద్, ప్రిన్సిపల్,
ప్రభుత్వ జూనియర్ కాలేజీ, భీమునిపట్నం

కాలేజీలో రక్షిత తాగునీటి సదుపాయం

మండల సభలో సమస్యల ఏకరువు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

ప్రజాశక్తి -పద్మనాభం : పద్మనాభం మండల సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు సమస్యలపై ఏకరువు పెట్టారు. స్థానిక మండల పరిషత్ భవనంలో ఎంపిపి కె.రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఎజెండా ప్రకారం శాఖలవారీగా సమీక్షలో అనంత పద్మనాభస్వామికి చెందిన ఇనాం భూముల సమస్య కోర్టులో ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రెవెన్యూ, దేవాదాయశాఖ అధికారులు సమన్వయంతో చర్చించి సమస్యను పరిష్కరించాలని కృష్ణాపురం సర్పంచ్ భవానీ కోరారు. దీనిపై ఎమ్మెల్యే ముత్తంశెట్టి స్పందిస్తూ, పద్మనాభం, కృష్ణాపురం, బీతాలవలస గ్రామాల్లో ఇనాం భూముల సమస్యను పరిష్కరించాలని తహశీల్దార్ తోట శ్రీవల్లికి ఆదేశించారు. జగనన్న కాలనీల్లో 600 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పెండింగ్ ఉన్నాయని హౌసింగ్ ఎఇ కోరగా, వెంటనే పట్టాలు పంపిణీ చేయాలని తహశీల్దార్‌కు సూచించారు.స్థానిక కస్తూర్బా పాఠశాలలో బోధనసిబ్బంది పార్యంశాల బోధన జరగడం లేదని ఎంపిపి కె.రాంబాబు సభ దృష్టికి తెచ్చి ఫ్యాకల్టీతోపాటు వాచ్‌మ్యాన్,కంప్యూటర్ ఆపరేటర్‌లను నియమించాలని ఎమ్మెల్యేను కోరారు. రెడ్డపల్లిలో తాగునీటి సమస్యపై ఉపసర్పంచ్ ఆదినారాయణ అధికారుల దృష్టికితేగా, గంధవరం సర్పంచ్ జివికె వర్మ పెంట కృష్ణాపురం, బి.తాళ్లవలస గ్రామాల్లో తాగునీటి ఎద్దడిపై విన్నవించారు. ఎమ్మెల్యే స్పందించి, తక్షణ చర్యలు చేపట్టాలని ఆర్‌డబ్ల్యుఎస్ డిఇని ఆదేశించారు.ఎంపిపి రాంబాబు మాట్లాడుతూ అన్ని పంచాయతీల్లో నిధులున్నప్పటికీ సర్పంచ్‌లకు అవగాహన లేక వాడుకోవడం లేదని, వాటిని మంచినీటి కల్పనకు వినియోగించాలని సూచించారు. సీజనల్‌గా పశు వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ మహేష్ సూచించారు. పశువుల బీమా సమస్యను వెంకటాపురం సర్పంచ్ కర్రి రమణ లేవనెత్తగా, అవకాశం ఉందని, సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మహేష్ సూచించారు. వాతావరణ మార్పులతో డెంగీ, మలేరియా ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, ఎపిడమిక్ సమాచారం తమకు అందించి సహకరించాలని రేవిడి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సంధ్య కోరారు. మండలంలో ఐదు అంగన్వాడీ భవనాలు నాడునేడు నిధులతో నిర్మాణంలో ఉన్నాయని ఐసిడిఎస్ అధికారి సుజాత వివరించారు. నిధులున్నప్పటికీ నూకాంబిక చెరువు మదుము నిర్మాణం చేపట్టలేదని సర్పంచ్ చెన్నారావు కోరారు. పూర్తిగా శిథిలమైన దివాన్జీ గట్టు సమస్యను వెంటనే పరిష్కరిచాల్సిన అవసరం ఉందని కృష్ణాపురం సర్పంచ్ భవాని విన్నవించారు, నీటిపారుదల శాఖ ఎఇ విజయకుమార్ స్పందిస్తూ తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి మాట్లాడుతూ, ఎన్నికలు మరో మూడు నెలల్లో వచ్చే అవకాశం ఉన్నందున ఈ లోగా ఇళ్లనిర్మాణాలు, అభివృద్ధి పనులు పూర్తి చేసి, బిల్లులు చేసుకోవాలని అధికారులు, లబ్ధిదారులకు సూచించారు.

జగనన్న కాలనీలకు కొవ్వాడ, గంధవరంలో ల్యాండ్ పూలింగ్ భూములు ఇవ్వకున్నా అనంతవరం సర్పంచ్ లక్ష్మికి రెడ్డిపల్లి పంచాయతీలో విఎంఆర్‌డిఎ అభివృద్ధి చేసిన 748గజాల 48వ నెంబరు ప్లాట్లు ఇచ్చారని, కొవ్వాడలో ఎటువంటి భూమి లేకున్నా సర్వేనెంబరు 260లో భూమి ఇచ్చినట్లు రికార్డుల్లో చూపించారని ఎంపిటిసి రమణమ్మ మండల సభలో ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. గన్నవరం బ్రిడ్జి సమయంలో ఆర్‌అండ్‌బి స్థలంలోని రూ.ఐదు లక్షల విలువైన టేకుచెట్లను లక్ష్మి భర్త ఎర్రినాయుడు అక్రమంగా నరికి తరలించారంటూ వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి గిరిబాబు ఎంపిడిఒ విజయ్‌కుమార్ తహశీల్దార్ శ్రీవల్లి, వైస్ ఎంపిపి రాజేశ్వరి, కె. లక్ష్మణ పాల్గొన్నారు.

విద్యార్థినులకు యూనిఫాం పంపిణీ

ప్రజాశక్తి -గోపాలపట్నం : గోపాలపట్నం జిల్లాపరిషత్ హైస్కూల్‌కు చెందిన వందమంది ఇంటర్ విద్యార్థినిలకు బుధవారం యూనిఫాం దుస్తులు పంపిణీ చేశారు. బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం ఎస్తేర్ హెఫ్సిబా అభ్యర్థనకు సిఎంఆర్. అధినేత మావూరి వెంకటరమణ ఔదార్యంతో స్పందించి, గోపాలపట్నం సిఎంఆర్ షాపింగ్ మాల్ మేనేజర్ వెంకటరాయుడు ద్వారా విద్యార్థులకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా సిఎంఆర్ యాజమాన్యానికి ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సిఎంఆర్. క్లస్టర్ మేనేజర్లు సాయికిరణ్, క్రాంతి, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం రత్నం పాల్గొన్నారు.

గర్భిణులకు ప్రొటీన్ పౌడర్ అందజేత

ప్రజాశక్తి -గాజువాక : రోటరీ క్లబ్ విశాఖపట్నం సౌత్ ఆధ్వర్యంలో అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో గర్భిణులకు బుధవారం ప్రొటీన్ పౌడర్, ఐరన్ టానిక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఉమామహేశ్వరండ్డి మాట్లాడుతూ, గర్భిణులకు పౌష్టికాహార అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని రోటరీ తరపున వారికి వీటిని అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా గనిశెట్టి ఉమామహేశ్వరరావుకు క్లబ్ తరుపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌వి రాజశేఖర్, కిషోర్ కుమార్, రమేష్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

హిందీ టీచర్ల సముదాయ సమావేశం

ప్రజాశక్తి- సింహాచలం : అడవివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిన్నగదిలి, భీమిలి మండలాల హిందీ ఉపాధ్యాయుల పాఠశాలల సముదాయ సమావేశం బుధవారం జరిగింది. క్లస్టర్ చైర్మన్, సెక్రటరీలు జి.కృష్ణ, డిఎస్‌పి ప్రసాద్,30మంది హిందీ టీచర్లు పాల్గొన్నారు.

ముగిసిన సెయింట్ ఆన్స్ ఫీస్ట్ వారోత్సవాలు

ప్రజాశక్తి -ములగాడ : మేరీమాత మాతృమూర్తి సెయింట్ ఆన్స్ జన్మదినాన్ని పురస్కరించుకొని, ఈనెల 19 నుంచి నిర్వహించిన వారోత్సవాలు బుధవారంతో ముగిసాయి. 19న సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్ల పతాకావిష్కరణతో ప్రారంభమైన వేడుకల్లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి ఆధ్వర్యంలో 20న చిత్రలేఖనం, 21న నాటికలు, 22న డాన్స్ పోటీలను నిర్వహించారు. 23న మదర్ తెరిసా వృద్ధుల ఆశ్రమంలోనూ, డాన్ బాస్కో స్కూల్, పెందుర్తిలోని లయోలా వృద్ధాశ్రమంలో అనాధలు, వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. పేదలకు అన్నదానం చేశారు. 24న వక్తృత్వ పోటీలను నిర్వహించారు. 25న బహుమతి ప్రదానం, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, 26న సిస్టర్స్ ప్రార్థనతో ముగిసింది. సెయింట్ ఆన్స్ కళాశాల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు విద్యార్థినులు నిర్వహించారు.

బిఆర్‌టిఎస్ గోతులతో భయం..భయం

అవస్థలు పడుతున్న ప్రజలు ... పట్టించుకోని అధికారులు

రోడ్డు అంచుల్లో తవ్వివదిలేసిన భారీ గోతులు

ప్రజాశక్తి- సింహాచలం: బిఆర్‌టిఎస్ రోడ్ నిర్మాణంలో భాగంగా గోశాల నుంచి కాలువ నిర్మాణం కోసం తవ్వి వదిలేసిన ఎనిమిది అడుగుల గోతులు ప్రమాదభరితంగా మారాయి. కాలువల నిర్మాణానికి ప్రొక్లెయినర్‌తో భారీ గోతులు తవ్వేసిన తర్వాత వర్షాలు పడడడంతో వాటిల్లో నీరు చేరిందని, అంతేకాక గోతులను దాటి వెళ్లేందుకు ఎటువంటి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయకుండా రోజుల తరబడి వదిలేయడంతో అవస్థలు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. కాంట్రాక్టరు కనీసం ముందుచూపు లేకుండా విద్యుత్‌స్తంభాలను ఆనుకుని కూడా గోతులను తవ్వేశారని, ఏక్షణాన ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని కోరారు.

నేరాలు ఘోరాలు

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

దేవి

ప్రజాశక్తి- మధురవాడ : యువతి అదృశ్యంపై పిఎం పాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసు నమోదైనట్లు సిఐ వై.రామకృష్ణ తెలిపారు. వివరాలివి. అల్లూరి జిల్లా హుకుంపేట మండలం తడిగిరి గ్రామానికి చెందిన జి.దేవి కొమ్మాది సమీపంలోని ఆసుపత్రిలో స్టాఫ్‌నర్స్‌గా పనిచేస్తూ అక్కడే హాస్టల్లో ఉంటోంది. ఈనెల 22న స్వగ్రామం వెళతానని బయలుదేరిన దేవి, అటు హుకుంపేట, తడిగిరి చేరకపోగాయ ఇటు తిరిగి హాస్టల్‌కు రాలేదని, దీంతోకుటుంబ సభ్యులు, బంధువులకు సమాచారమిచ్చి వెతికినా ఆచూకి దొరకలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అందిన ఫిర్యాదు మేరక కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. కాగా దేవికి పవన్ అనే వ్యక్తితో పరిచయం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

పవన్‌సాయి ఆటో కన్సల్టెన్సీ నిర్వాకం

వాయిదా చెల్లించలేదని సెల్లారులో బైకిస్టు నిర్బంధం

సెల్లారులో బంధీగా ఉన్న బాధితుడు

ప్రజాశక్తి - గాజువాక : ప్రైవేటు ఫైనాన్స్ ఆగడాలకు అడ్డూఅదుపూ లేకుండా పోతోందనే విమర్శలు వినిపిస్తున్న వేళ... ఫైనాన్స్‌లో తీసుకున్న వాహనానికి రెండు నెలల వాయిదాలు చెల్లించలేదన్న కారణంతో ఒక బైకిస్టలను స్థానిక పవన్‌సాయి ఆటోఫైనాన్స్ యాజమాన్యం సెల్లార్‌లో తాళం వేసి నిర్బంధించిన నిర్వాకం చోటుచేసుకుంది. గాజువాక పంతులుగారి మేడ సమీపంలోని పవన్‌సాయి ఆటో కన్సల్టెన్సీ వద్ద గాజువాక హైస్కూలు రోడ్డు ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి ఫైనాన్స్‌లో బైక్ కొనుగోలు చేశాడు.

రెండు వాయిదాల సొమ్ములు చెల్లించకపోవడంతో తమ కార్యాలయానికి పిలిపించిన ఫైనాన్స్ యాజమాన్యం, వాయిదాల డబ్బులపై నిలదీసింది. కొద్దిరోజుల్లో చెల్లిస్తానని మొరపెట్టుకున్నా వినకుండా షోరూం కిందినున్న సెల్లార్‌లో బంధించి తాళం వేశారని బాధితుడు వాపోతున్నాడు. దీంతో తన మొబైల్ నుంచి డయల్ 100కి కాల్ చేసి జరిగిన ఘోరాన్ని విన్నవించాడు. గాజువాక పోలీసులు అక్కడకు చేరుకుని సెల్లార్‌లో బంధీగా ఉన్న వ్యక్తికి బయటకు తీశారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు సెల్లార్‌లో తనను బందించారని బాధితుడు వాపోతున్నాడు. పవన్‌సాయి ఆటో కన్సల్టెన్సీ యాజమాన్యం నిర్వాకంపై పలువురు మండిపడుతున్నారు. తనకు జరిగిన అవమానంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని బాధితుడు అంటున్నాడు.

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి దినపత్రిక

ఉద్యోగ అవకాశాలు

విశాఖపట్నం కేంద్రంలో మార్కెటింగ్ విభాగాల్లో పని చేయుటకు ఉద్యోగాలు ఉన్నాయి.
ఆసక్తిగలవారు మా కార్యాలయానికి వచ్చి సంప్రదించగలరు.

1. గాజువాక డివిజన్ కో-ఆర్డినేటర్ (మార్కెటింగ్)
2. జాబ్‌వర్క్ ఎగ్జిక్యూటివ్ (ప్రింటింగ్ వర్క్)
3. హెల్పర్స్ (ప్రింటింగ్ సెక్షన్)

- మొదటి ఉద్యోగానికి ఇతర పత్రికలలో మార్కెటింగ్‌లో అనుభవం ఉండాలి. టీంని లీడ్ చేసే సామర్థ్యం ఉండాలి
- 2వ ఉద్యోగానికి ప్రింటింగ్ వర్క్ ఆర్డర్లు బుక్ చేసే అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
- 3వ ఉద్యోగానికి 10వ తరగతి/ఐ.టి.ఐ లేదా ప్రింటింగ్ సెక్షన్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు : 9490099125, 9490099133

ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయం : ప్లాట్ నెం.3, 'జి' బ్లాక్, ఇండస్ట్రియల్ పార్క్, వడ్లపూడి, ఆటోనగర్, విశాఖపట్నం-46

న్యాయ అవగాహన సదస్సు

ప్రజాశక్తి- లీగల్ రిపోర్టర్ : జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సేవా సదన్‌లో బుధవారం ప్రత్యామ్నాయ వివాద పరిష్కారమార్గం అనే అంశంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి కె.రాధారత్నం, జిల్లా అదనపు ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి కె.వాణిశ్రీ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎంవి.శేషమ్మ పాల్గొని, కక్షిదారులకు కుటుంబన్యాయం, మీడియేషన్, లోక్ అదాలత్‌తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి చిన్న సమస్యకూ న్యాయస్థానాలను ఆశ్రయించకుండా రాజీ మార్గంలో లోక్ అదాలత్ ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్.శ్రీనివాసరావు, కె.శైలేష్‌ప్రసాద్, శిక్షణ పొందిన మీడియేటర్లు పాల్గొన్నారు.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పరిశీలన

విలేజ్ క్లినిక్‌లో రికార్డులు పరిశీలిస్తున్న డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి -ఆనందపురం :ఫ్యామిలీ ఫిజీషియన్‌లో భాగంగా గొట్టిపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్‌ను డిఎంహెచ్‌ఒ డాక్టర్ పి జగదీశ్వరరావు సందర్శించారు. అక్కడ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సిబ్బందితో సమీక్షించారు. ఫీవర్ సర్వే, సిహెచ్‌ఆర్, ఒపి రిజిస్టర్‌లను పరిశీలించారు. ఎన్‌సిడి సర్వే, గర్భిణులను ఎబిహెచ్‌ఎ ఐడి ద్వారా గుర్తింపు, మ్యాపింగ్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గర్భిణులకు డిటి, బర్త్‌ప్లానింగ్, హైరిస్క్ ఉన్నవారికి వైద్యుల సలహా మేరకు ఐరన్ మాత్రలు, పోషకాహారంపై అవగాహన కల్పించాలన్నారు.ఫార్మసీ స్టాక్ రిజిస్టర్,సిబ్బంది మూమెంట్ రిజిస్టర్‌ను పరిశీలించి తగు సూచనలు చేశారు. నేషనల్ ఫీవర్‌హెల్త్ సర్వే, ఇతర అన్ని యాప్‌లలో వివరాల అప్‌లోడ్‌పై వైద్యాధికారులు, ఎఎన్‌ఎంలకు తగు సూచనలు చేశారు. డాక్టర్ ఉమాపతి, డాక్టర్ నాగభూషణం, పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు

కిట్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

ప్రజాశక్తి -ఆనందపురం: ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన పంటలతో ఆరోగ్యానికి మేలు జరుగుతుందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం తర్లువాడలో నిర్వహించిన విత్తన గుళిక కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర సంక్షేమ మాదిగకార్పొరేషన్ చైర్మన్ కె.కనకారావు, రాష్ట్ర రెల్లి ఇతర కులాల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వడ్డాది మధుసూదనరావు, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి కె.రామారావు, ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారి ఎ.మోహనరావు, రీజనల్ అధికారి ప్రకాశరావు, జిల్లా వ్యవసాయాధికారి అప్పలస్వామి, ఎంపిడిఒ అడపా లవరాజు, తహశీల్దార్ లోకవరపు రామారావు, సర్పంచ్ బిఆర్‌బి నాయుడు, ఎంపిపి శారదా ప్రియాంక, జెడ్‌పిటిసి కోరాడ వెంకటరావు, వైసిపి మండల అధ్యక్షుడు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, ఎఎంసి చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, వైస్‌ఎంపిపి పాండ్రంగి శ్రీను పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా 272 మంది రైతులకు ఒక్కొక్కరికీ రూ.పదివేల విలువైన కిట్‌లను అందజేశారు.

వైభవంగా ఆర్జిత సేవలు

ప్రజాశక్తి-సింహాచలం: సింహాచల దేవస్థానంలో నిత్య ఆర్జిత సేవల్లో భాగంగా అప్పన్న కల్యాణాన్ని అత్యంత వైభవంగా అర్చకులు నిర్వహించారు స్వామి జన్మ నక్షత్రం స్వాతిని పురస్కరించుకుని హోమాన్ని నిర్వహించారు.

మొండివైఖరి వీడి సమస్యలను పరిష్కరించాలి

గంగవరం పోర్ట్ ఎంప్లాయీస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగన్

22వ రోజుకు నిర్వాసిత కార్మికుల నిరవధిక నిరసన దీక్షలు

గంగవరం పోర్ట్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్

ప్రజాశక్తి-గాజువాక : నిర్వాసిత కార్మికుల న్యాయమైన సమస్యలను ఆదానీ గంగవరం పోర్టు యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని గంగవరం పోర్ట్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి. జగన్ డిమాండ్ చేశారు. బుధవారం ఆదాని గంగవరం పోర్టు యాజమాన్యం మొండివైఖరికి నిరసనగా నిర్వాసిత కార్మికులు చేస్తున్న నిరవధిక దీక్షలు 22వ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, నిర్వాసిత కార్మికుల సమస్యలపై పలు దఫాలుగా చర్చలు జరిగినా యాజమాన్యం మొండివైఖరితో పరిష్కారం కావడం లేదన్నారు. గంగవరం పోర్టులో షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ కింద మరో బోగస్ కంపెనీని యాజమాన్యం రిజిస్ట్రేషన్ చేయించుకుని, జిపిఎఫ్ పేరుతో కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని మండిపడ్డారు. నిర్వాసితులిచ్చిన భూములు, ఇతర ఆస్తుల్లోని ప్రభుత్వ వాటాను నిర్వాసితులకు చెప్పకుండానే ఏకపక్షంగా పోర్టు యాజమాన్యానికి అమ్మేసిన రాష్ట్ర ప్రభుత్వం, ఇపుడు నిర్వాసిత కార్మికుల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపకపోవడం దారుణమన్నారు. ముఖ్యమంత్రిని కలిసి, తమగోడు వినిపించేందుకు 52మంది గంగవరం పోర్టు కార్మికులు బృందం విజయవాడ వెళ్లిందని, వారికి అపాయింట్‌మెంట్ ఇచ్చి, వారి మొరనాలించి, సమస్యను తక్షణమే సంప్రదింపుల ద్వారా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు స్టీల్‌జోన్ ప్రధాన కార్యదర్శి కొవిరి అప్పలరాజు, వాసుపిల్లి ఎల్లాజీ, కొవిరి అమ్మోరు, రాజారావు పాల్గొన్నారు.

హెపటైటిస్ వైరల్ ఇన్ఫెక్షన్

డాక్టర్ చలపతిరావు ఆచంట, క్లినికల్ డైరెక్టర్, చీఫ్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ, కిమ్స్ఐకాన్

డాక్టర్ చలపతిరావు ఆచంట

ప్రజాశక్తి -గాజువాక : హెపటైటిస్ అనేది ఒక వైరల్ ఇన్ఫెక్షన్ అని కిమ్స్ ఐకాన్ హాస్పిటల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ చలపతిరావు ఆచంట తెలిపారు. ఇది ప్రాథమికంగా కాలేయాన్ని ప్రభావితం చేస్తుందని, ఫలితంగా కాలేయం వాపు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. కలుషితమైన ఆహారం, నీరు తీసుకోవడం వల్ల హెపటైటిస్ ఎ,ఈ, ఇన్ఫెక్షన్ సోకిన రక్తం, అసురక్షిత ఇంజెక్షన్లు, అసురక్షిత సెక్స్ ద్వారా హెపటైటిస్ బి,సి సోకి వ్యాపిస్తుందన్నారు.

హెపటైటిస్ టీకాల లభ్యత, ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం ద్వారా ముఖ్యంగా హెపటైటిస్ ఎ,బిలకు కొత్త ఇన్ఫెక్షన్లను నివారించవచ్చన్నారు. లక్షలాది మంది ప్రజలు వివిధ రకాల వైరల్ హెపటైటిస్‌తో బాధపడుతున్నారన్నారు. మనదేశంలో హెపటైటిస్ ఎ, బి, సి.అత్యంత సాధారణ రకాలన్నారు. అంతర్జాతీయ సంస్థల సహకారంతో, ప్రజారోగ్య ప్రాధాన్యతగా హెపటైటిస్‌ను పరిష్కరించేందుకు భారత ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రక్తం భద్రత చర్యలను అమలు చేయడం, సురక్షితమైన ఇంజెక్షన్ పద్ధతులపై అవగాహన పెంచడం, ఆరోగ్య సంరక్షణ ప్రాముఖ్యతను మెరుగు పరచడం, నివారణ చర్యలను అమలు చేయడం ద్వారా దీన్ని నియంత్రించవచ్చన్నారు. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా, హెపటైటిస్ బారిన పడిన వారి పట్ల అవగాహన, సానుభూతిని పెంపొందించుకోవడం, సమిష్టిగా పనిచేయడం ద్వారా, వ్యాధి కళంకాన్ని ఎదుర్కోవచ్చని, అలాగే వైరల్ హెపటైటిస్ భారం లేని ప్రపంచం వైపు అడుగులు వేయవచ్చని సూచించారు.

కండ్ల కలకతో కంటిచూపు ప్రమాదం లేదు

ప్రాంతీయ నేత్ర వైద్యకళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ విశ్వామిత్ర

ప్రజాశక్తి-సీతమ్మధార: కండ్ల కలక వల్ల కంటిచూపునకు ఎటువంటి ప్రమాదం ఉండదని ప్రాంతీయ వైద్యకళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ విశ్వమిత్ర తెలిపారు ప్రస్తుతం కండ్ల కలకలు విజృంభిస్తున్న నేపథ్యంలో బుధవారం తన ఛాంబర్‌లో విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల కండ్ల కలక వ్యాప్తి చెందుతోందన్నారు. వైద్యులు సూచనలు మేరకు మందులు వాడితే నాలుగు రోజుల నుంచి వారంలోగా పూర్తిగా నయమౌతుం దన్నారు. కండ్ల కలకల నివారణకు ప్రభుత్వాసుపత్రిలో లభించే మందులను తీసుకోవాలని సూచించారు. రోగనిరోధకశక్తి ఉన్నవారికి సాధారణంగా కండ్ల కలకలు రావన్నారు. ప్రస్తుతం వందమందిలో 30 మంది వరకు కండ్ల కలకలతో బాధపడుతున్నారని, వారి కోసం ఆసుపత్రిలో ప్రత్యేక గది కేటాయించామన్నారు. 24 గంటలు పరీక్షలు, వైద్యసేవలు, మందులు అందిస్తామన్నారు. కండ్ల కలక వచ్చిన వారిలో కళ్లు ఎర్రగా ఉండటం, వాపు, కళ్లు మూసుకుపోవడం వంటి లక్షణాలు ఉంటాయని, వీటికి సొంత వైద్యం కాకుండా వైద్యులను సంప్రదించి వారి సూచనలు పాటించాలని కోరారు.

డాక్టర్ విశ్వమిత్ర

ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి-సీతమ్మధార : జాతీయ రహదారిని అనుకుని ఉన్న చంద్రంపాలెం పాఠశాల విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేలా ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. బుధవారం నేషనల్ హైవే అధికారులతో చర్చలు జరిపారు అనంతరం జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ ప్రభాకర్ అంజన్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోనే అతిపెద్దదైన చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 4,500మంది విద్యార్థులు ఉన్నారని, పాఠశాలకు వచ్చిపోయే క్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, సహాయకులు, ఉపాధ్యాయులు రోడ్డును దాటాల్సిన పరిస్థితిలో తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని వివరించారు.ఇక్కడ ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఆవశ్యకతను వివరించి, తక్షణమే చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి వినతిపై హైవే అధికారులు సానుకూలంగా స్పందించారు.

హైవే అధికారులకు వినతిపత్రం ఇస్తున్న ముత్తంశెట్టి

వర్షాలతో అప్రమత్తత అవసరం

ప్రజలకు సూచనలు చేస్తున్న కెకె.రాజు

ప్రజాశక్తి- సీతమ్మధార: విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె రాజు సూచించారు. బుధవారం 45వ వార్డు ఎస్ఆర్ నగర్‌లో అధికారులతో కలిసి పర్యటించారు. డ్రైనేజీలు, గెడ్డలు, కాలువలను పరిశీలించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాల ఉధృతి తగ్గేవరకు ఆ ప్రాంతీయులకు భోజన సదుపాయం కల్పించేలా అధికారులతో మాట్లాడారు. వర్షాలతో ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు కార్యక్రమంలో 45వ వార్డు అధ్యక్షులు పైడి రమణ, యుసిడి పీడీ పాపునాయుడు, డిప్యూటీ తహసీల్దార్ త్రినాథరావు, విఆర్ఒ నాగేశ్వరరావు, నేతలు తిరుపతి, సన్నీ, నాయుడు, గణపతి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కత్తి పద్మారావు జన్మదినాన్ని కులవివక్ష నిర్మూలన దినంగా పాటిద్దాం

బ్రోచరు ఆవిష్కరిస్తున్న పెంటారావు నాగమణి.

ప్రజాశక్తి -గాజువాక : బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ కత్తి పద్మారావు 70వ జన్మదినాన్ని కులవివక్ష నిర్మూలన దినంగా పాటిద్దామని దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు పాలేటి పెంటారావు, నక్కల నాగమణి పిలుపునిచ్చారు. బుధవారం గాజువాకలో కత్తి పద్మారావు జన్మదినోత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. సంస్కృతాంధ్ర భాషా పండితుడిగా, ఉపన్యాసకునిగా, కవి, రచయిత, పరిశోధకుడు, అభ్యుదయవాదిగా కత్తిపద్మారావు వ్యక్తిత్వం నేటి అభ్యుదయ సమాజానికి ఆదర్శమన్నారు. కార్యక్రమంలో గొల్లమల అప్పారావు, వసంత అప్పారావు, పుచ్చా కామేశ్వరరావు, కసిరెడ్డి మణి, గోకా సురేష్, జాగరపు రేవతి, బోదు జ్యోతి, బంగారి సత్యవాణి, కొత్తలంక రామారావు, తాటిపూడి పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సర్వే పరిశీలన

సర్వే తీరును పరిశీలిస్తున్న జెసి విశ్వనాథన్

ప్రజాశక్తి-సీతమ్మధార : పట్టణంలోని 220, 221, 223, 248 పోలింగ్ కేంద్రాల పరిధిలోని శ్రీనగర్, బాలాజీనగర్, నెహ్రూ బజార్, చైతన్యనగర్‌లలో జరుగుతున్న ఓటర్ల జాబితా సర్వేను జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 21 నుంచి వచ్చేనెల 21 వరకు ఓటర్ల జాబితాపై (ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని బూత్ లెవల్ అధికారులు చేపడతారన్నారు. రాజకీయ నేతలు, ఓటర్లు సహకరించాలని కోరారు. నిర్దిష్ట కాలపరిమితిలో సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని బిఎల్ఒలకు ఆదేశించారు. పూర్తిగా సమాచారం సేకరించిన వివరాలను రిజిస్ట్రేషన్ ద్వారా బుక్‌లో నమోదు చేసుకోవాలని, అదే సమయంలో ఆన్‌లైన్‌లో కూడా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఓటరు జాబితాలో వివరాలు ఉండేలా చూడాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ హుస్సేన్ సాహెబ్, ఇఆర్ఒలు, బిఎల్ఒలు పాల్గొన్నారు.

'సాహితీ ఫార్మా' మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న మంత్రి

ప్రజాశక్తి-అనకాపల్లి

అచ్యుతాపురం సాహితీ ఫార్మా కంపెనీలో చోటుచేసుకున్న ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మంత్రి గుడివాడ అమర్నాథ్, శాసనసభ్యులు కన్నబాబు రాజు, కలెక్టర్ రవి పఠాన్ శెట్టి చేతుల మీదుగా ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కంపెనీలో ప్రమాదంలో ఆరుగురు మృతి చెందగా, మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున ఆర్థిక సహాయం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ సాహితీ ఫార్మా ఘటన గురించి తెలిసిన వెంటనే తాను విజయవాడ నుంచి హుటాహుటిన విశాఖ చేరుకున్నారని, క్షతగాత్రులను చూసిన తర్వాత ఇక్కడ పరిస్థితిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వివరించగా ఆయన కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని చెప్పారు. ప్రమాదంలో గాయపడిన వారు కోలుకుంటారని భావించినా, ప్రమాద తీవ్రత ఎక్కువ ఉన్నందువలన వారు మరణించారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కన్నబాబు రాజు మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంతోపాటు, వారి కుటుంబాలలో ఒకరికి ఆ కంపెనీలోనే ఉద్యోగం ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో బాధిత కుటుంబాలతో పాటు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము పాల్గొన్నారు.

పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా భద్రత చర్యలు చేపట్టాలి

మంత్రికి వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నేత రాము

అనకాపల్లి : పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టాలని, అచ్యుతాపురం కేంద్రంగా ఈఎస్ఐ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము డిమాండ్ చేశారు. ఈ మేరకు సాహితీ ఫార్మా మృతి కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత కార్యక్రమంలో పాల్గొన్న రాము మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. అచ్యుతాపురం ఎస్ఈజెడ్‌లో పని చేస్తున్న వేలాది మంది కార్మికులు వద్ద ఈఎస్ఐ పేరుతో సంవత్సరానికి సుమారు రూ.50 కోట్లు వసూలు చేస్తున్నారని, కానీ కార్మికులకు వైద్య సౌకర్యం సక్రమంగా అందడం లేదని తెలిపారు. ప్రమాదాలు బారిన పడిన కార్మికులు వైజాగ్, అనకాపల్లి ఆసుపత్రికి తీసుకెళ్లే లోపే మరణిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అచ్యుతాపురం కేంద్రంగా 100 పడకల ఈఎస్ఐ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.

రైల్వే మంత్రి వినతిపత్రం ఇస్తున్న ఎంపీ డాక్టర్ సత్యవతి

రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి మండలం సత్యన్నారాయణ పురం వద్ద రైల్వే అండర్ పాస్ నిర్మాణ పనులకు, లంకెల పాలెం రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కి ఎంపీ సత్యవతి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్, అధికారులు ఇప్పటికే పూర్తి రైల్వే నిధులతో నిర్మాణాలు చేపట్టడానికి అనుమతులు మంజూరు చేశారని, రైల్వే మంత్రిత్వ శాఖ మంత్రి త్వరితగతిన నిధులు మంజూరు చేసి నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు.

ఇఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి నిధులు

అచ్యుతాపురం ఎస్ఈజెడ్‌లో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం కొరకు నిధులు విడుదల చేయడంతో పాటు అదనంగా డాక్టర్లకు, స్టాఫ్‌కు కూడా వసతి కొరకు నిర్మాణాలకు అదనపు నిధులు మంజూరు చేసిన కేంద్ర కార్మిక శాఖా మంత్రి భూపేంద్ర యాదవ్‌ను ఎంపీ సత్యవతి కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి ధన్యవాదాలు తెలియ జేశారు.

స్కూల్‌కు వసతి సమస్య తీరనుంది

ప్రిన్సిపల్ రత్నకుమారి

ప్రజాశక్తి-చోడవరం

మహాత్మ జ్యోతిరావు పూలే స్కూలుకు వసతి సమస్య తీరనున్నదని ఆ స్కూల్ ప్రిన్సిపల్ ఎంవి రత్నకుమారి తెలిపారు. బుధవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్కూలు నిర్మాణం కోసం ప్రభుత్వం మండలంలోని జన్నవరం గ్రామంలో పది ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడంతో పాటు భవన నిర్మాణాలకు రూ.35 కోట్లు నిధులు మంజూరు చేసిందని చెప్పారు. ప్రస్తుతం స్కూలు చోడవరం పట్టణంలో 240 మంది విద్యార్థులు నడుస్తుందన్నారు. భవన నిర్మాణాలు పూర్తయితే అన్ని వసతులతో కూడిన స్కూలు రూపుదిద్దుకుంటుందని తెలిపారు. నిధులు మంజూరు చేయించిన స్థానిక శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, బీసీ వెల్ఫేర్ కార్యదర్శి కృష్ణమోహన్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

అసంపూర్తి భవనాలను వెంటనే పూర్తి చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న సచివాలయాలు, వెల్నెస్ సెంటర్లు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వైసిపి ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. రింగ్ రోడ్డు పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయా భవన నిర్మాణాలు ఆగస్టు 15వ తేదీ నాటికి పూర్తి కావాలని, ఆయా భవనాలపై జాతీయ పతాకం ఎగరవేయాలని కోరారు. భవన నిర్మాణాలకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా, దానిని తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయా భవనాలకు సంబంధించిన పెండింగ్ బిల్స్ ఇప్పటికే చెల్లించామని మంత్రి చెప్పారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత

రికార్డులు తనిఖీ చేస్తున్న డిఎంహెచ్ఒ డాక్టర్ హేమంత్

ప్రజాశక్తి -వడ్డాది

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ.హేమంత్ ఆదేశించారు. బుచ్చయ్యపేట మండలం వడ్డాది పిహెచ్‌సిని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యాధికారి మౌనిక, ఇతర సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున ఇంటి పరిసరాలు, ఇంటి లోపల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. పంచాయతీ సిబ్బంది సహకారంతో పారిశుధ్యాన్ని మెరుగుపరచుకోవాలని సూచించారు. ఆగస్టు 10న డి వార్మింగ్ డే సందర్భంగా 1 నుండి 19 లోపు పిల్లలకు టాబ్లెట్లు వేయాలన్నారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో మిషన్ ఇంద్రధనస్సు టీకాల కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రతి పిహెచ్‌సిలోనూ 63 రకాల పరీక్షలు, 172 రకాల మందులు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. విలేజ్ హెల్త్ క్లినిక్లో 14 రకాల పరీక్షలు,105 రకాల మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వాటిని ప్రజలు ఉచితంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ల్యాండ్ పూలింగ్‌కు భూములిచ్చినవారికి
ఉచితంగా ప్లాట్ల రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి- అనకాపల్లి

ల్యాండ్ పూలింగ్‌లో భూములిచ్చిన వారికి ఉచితంగా ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేస్తామని, గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. మండలంలోని పాపయ్య పాలెం, సంతపాలానికి చెందిన 75 మంది 2020 సంవత్సరంలో ల్యాండ్ పూలింగ్ లో భూములు ఇచ్చారన్నారు. వారికి కోడూరు గ్రామంలో ప్రత్యామ్నాయ స్థలాలు ఇస్తున్నామని, ఈ స్థలాల రిజిస్ట్రేషన్ ఉచితంగా చేయిస్తామని తెలిపారు. బుధవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి మంజూరైన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామాలలో రోడ్లు, కాలువలు, విద్యుత్ సమస్యలను స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పాపాయపాలెం అమ్మవారి ఆలయం వద్ద ఉన్న గృహాలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. వెంటనే సంబంధిత అధికారులను పిలిచి ఆ ప్రాంతంలో బోర్వెల్ ఏర్పాటు చేయమని ఆదేశాలు జారీ చేశారు. ఈ గ్రామంలో 18.31 లక్షల రూపాయలతో అభివృద్ధి చేసిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఆ పాఠశాలలో చిన్నారులు ముఖ్యమంత్రి అందజేస్తున్న పథకాలను అనర్గళంగా చెప్పడంతో మంత్రి అమర్నాథ్ అభినందించారు.

ఘనంగా టిడిపి నేత నాగ జగదీష్ జన్మదిన వేడుకలు

నాగజగదీశ్వరరావును సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి-అనకాపల్లి

తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వరరావు జన్మదిన వేడుకలు స్థానిక పెంటకోట కన్వెన్షన్ హాల్లో బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా టిడిపి శ్రేణులు తరలివచ్చి నాగ జగదీష్‌కు పూలదండలు పుష్పగుచ్ఛాలు, దుస్సాలువాలతో సత్కరించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భారీ కేకును కట్ చేసి పంపిణీ చేశారు. ఇందులో పాల్గొన్న మాజీ మంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కార్యకర్తగా తన కెరీర్‌ను ప్రారంభించిన నాగ జగదీష్ అంకితభావంతో పనిచేసి అంచలంచెలుగా ఎదిగారని తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ట్విట్టర్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పీలా గోవింద సత్యనారాయణ, పెతకంశెట్టి గణబాబు, గవిరెడ్డి రామానాయుడు, లీడర్ పత్రిక సంపాదకుడు వివి రమణమూర్తి, ఎమ్మెల్సీ వర్మ, పార్టీ నాయకులు ప్రగడ నాగేశ్వరరావు, పివిజి కుమార్, పైలా ప్రసాద్‌రావు, లాలం కాశి నాయుడు, బొలిశెట్టి శ్రీనివాసరావు, బ్రహ్మనాయుడు, పూతి కోటేశ్వరరావు, డాక్టర్ కెకెవి నారాయణరావు, కొణతాల వెంకట్రావు మల్ల సురేంద్ర, బివిఎంకే జోగి నాయుడు, నడిపల్లి గణేష్, కాయల మురళి, కర్రి బాబి, కొణతాల శ్రీనివాసరావు, నడింపల్లి శ్రీహరిరాజు, పెంటకోట రాము, సబ్బవరపు గణేష్, మల్ల నర్సింగరావు, కోలపర్తి కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు

నాగ జగదీష్ జన్మదినం సందర్భంగా పట్టణ బాలకృష్ణ, ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు పోలిమేర నాయుడు, దూలం ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీపరమేశ్వరి పార్క్ జంక్షన్లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద పేదలకు టిడిపి పట్టణ అధ్యక్షులు డాక్టర్ కెకెవి.నారాయణరావు చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిలో గర్భిణులు, రోగులకు రొట్టెలు, పళ్ళు పంపిణీ చేశారు.

ఓటర్ల వెరిఫికేషన్‌లో పాల్గొన్న టిడిపి నేత

ప్రజాశక్తి - కశింకోట : మండలంలోని చింతలపాలెం గ్రామంలో బూత్ నెంబర్ 32లో బుధవారం నిర్వహించిన ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి గొంతిని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఓట్ల వెరిఫికేషన్ ఎంతవరకు అయిందో టిడిపి నాయకులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రి దుర్గ నాయుడు, జెర్రిపోతుల నూకునాయుడు, గొంతిన నూకరాజు, కోన రమణ, బల్ల అప్పలకొండ, తెరపల్లి శ్రీను, జగత మాలి నాయుడు పాల్గొన్నారు.

సర్వేను పరిశీలిస్తున్న టిడిపి నేత శ్రీనివాసరావు

వంట పాత్రలు, యోగా మేట్స్ అందజేసిన దృశ్యం

వంట పాత్రలు వితరణ

ప్రజాశక్తి-దేవరాపల్లి

మండలంలోని ఏ.కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శ్రీ సత్య సాయి సేవా ట్రస్టీ వారు రూ.36 వేలు విలువ చేసే వంట పాత్రలు, యోగ మేట్స్, నోటీస్ బోర్డ్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సాయి సేవా సమితి ట్రస్టీ శశిభూషణరావు సావిత్రి మాట్లాడుతూ బాబా ఆశయాలు నెరవేర్చడానికి పాఠశాలలు, ఆలయాలు, గ్రామ అభివృద్ధి కషి చేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా ఆగస్టు 15వ తేదీన విద్యార్థులకు స్టేషనరీ అందిస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.స్వర్ణలత, సమితి అనకాపల్లి సమన్వయకర్త అప్పారావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి -అనకాపల్లి

అనకాపల్లి పాలురి చిదంబరం మెమోరియల్ రోటరీ హాల్లో ఈనెల 24న జరిగిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో అనకాపల్లి నియోజకవర్గ ఇంఛార్జి బోయిన భాను మూర్తి యాదవ్‌పై చేసిన దాడిలో నిందితులను శిక్షించాలని కోరుతూ బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా భానుమూర్తి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు గిడుగు రుద్ర రాజుకి పార్టీలో జరుగుతున్న సంస్థాగత తప్పిదాలను చెబుతుండగా తనపై ఏఐసీసీ సభ్యుడు వేగి వెంకటేశ్, ఐఆర్ గంగాధర్, దాసరి సంతోష్ విచక్షణ కోల్పోయి మూకుమ్మడిగా దాడి చేశారని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధికి బాటలు వేస్తున్న తనపై కక్ష కట్టి పార్టీ సభ్యత్వం లేని దాసరి సంతోష్‌తో కలసి దాడి చేశారన్నారు. గాంధీ సిద్ధాంతాలు కలిగిన కాంగ్రెస్ పార్టీలో గుండా, రౌడీల మనస్తత్వం కలిగి ప్రవర్తించిన ఈ ముగ్గురిని కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించాలని అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. పోలీస్ వారు చట్టపరమైన చర్యలు తీసుకోని ముగ్గురిని శిక్షించాలని కోరారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు సేనాపతి ఈశ్వర రావు, ఆర్ఆర్ నాయుడు, బి బాలమురళి పాల్గొన్నారు.

భార్యను వేధించి, ఆమె మృతికి కారణమైన వ్యక్తికి ఏడేళ్ల జైలు

ప్రజాశక్తి-చోడవరం

కట్టుకున్న భార్యకు పిల్లలు పుట్టలేదని వేధించి, ఆమె మృతికి కారణమైన కేసులో భర్త పడమట లక్ష్మణరావుకు చోడవరం సీనియర్ సివిల్ జడ్జి ఎస్ అరుణశ్రీ ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ బుధవారం తీర్పు చెప్పారు. వివరాలు ఇలా ఉన్నాయి... హుగ్గంపేట గ్రామానికి చెందిన కొత్త కామరాజు తన కూతురు మాధవిని పడమట లక్ష్మణరావుకు ఇచ్చి పెళ్లి చేశారు. ఆమెకు పిల్లలు కలకపోవడంతో తాను మరో పెళ్లి చేసుకుంటానని, పుట్టింటికి వెళ్లిపోవాలని లక్ష్మణరావుతో పాటు అతడి బంధువులు వేధించేవారు. దీంతో మాధవి తండ్రి ఇబ్బందులు పడుతున్న కూతురును తన ఇంటికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైన మాధవి 2021 ఫిబ్రవరి 9న పుట్టింట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీనికి కారణమైన లక్ష్మణరావుతో పాటు అతని కుటుంబ సభ్యులు మరో నలుగురుపై నాడు కేసు నమోదు చేశారు. చోడవరం కోర్టులో విచారణ అనంతరం లక్ష్మణరావుపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి శిక్షణ ఖరారు చేశారు. మిగతా కుటుంబ సభ్యులపై రుజువు కాకపోవడంతో వారిని విడిచిపెట్టారు. ఈ కేసును పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి వెంకటరావు వాదించారు.

ఎడతెరిపి లేని వర్షం

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట

అల్పపీడనం ప్రభావంతో బుధవారం ఉదయం నుండి మండలంలో ఎడతెరిపి లేకుండా జల్లులు పడుతూనే ఉన్నాయి. తెల్లవారుజాము నాలుగు గంటల నుండి ప్రారంభమైన వర్షం అలా కురుస్తూనే ఉంది. వర్షం ప్రభావంతో పాడి రైతులు, గొర్రెలు మేకల పెంపకం దారులు ఇబ్బందులు పడుతున్నారు. పశువులకు పశుగ్రాసం లేక మేతకు తీసుకెళ్లే అవకాశం ఇబ్బందులు పడ్డారు.

మొక్కల పంపిణీలో అవినీతిపై చర్యలు తీసుకోవాలి

- వాడివేడిగా మండల పరిషత్తు సమావేశం

- హౌసింగ్ ఎఇ రవికుమార్‌ను సరెండర్ చేయాలని తీర్మానం

ప్రజాశక్తి- కె.కోటపాడు

జగనన్న మహిళా క్రాంతి పథం ద్వారా డ్వాక్రా మహిళలకు సరఫరా చేసిన పండ్ల జాతి మొక్కల పంపిణీలో భారీ అవినీతి జరిగిందని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మండల సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో ఎంపిపి రెడ్డి జగన్మోహన్ అధ్యక్షతన మండల పరిషత్తు సమావేశం జరిగింది. వెలుగు ఎపిఎం శ్రీలక్ష్మి మాట్లాడుతూ మండలంలోని ఐదుగురు వెలుగు సీసీల ద్వారా మామిడి, జీడి, సీతాఫలం, నిమ్మ, సపోటా, జామి, కొబ్బరి తదితర మొక్కలను పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ సమయంలో వైస్ ఎంపిపి రొంగలి సూర్యనారాయణ, చౌడువాడ ఎంపీటీసీ రాజేష్ మాట్లాడుతూ కొబ్బరి మొక్క రూ.69కు ఇవ్వాల్సి ఉండగా రూ.120 వసూలు చేశారన్నారు. మామిడి, సపోటా తదితర మొక్కలకు కూడా రెట్టింపు సొమ్ము వసూలు చేశారని, ఇదేమని అడిగితే వెలుగు సీసీలు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని ఆరోపించారు. కేవలం మొక్కల పంపిణీలోనే లక్షలాది రూపాయలు చేతులు మారాయన్నారు.

హౌసింగ్ ఏఈ రవికుమార్ మాట్లాడుతూ మండలంలో 1500 గృహాలు నిర్మించాల్సి ఉండగా ఇప్పటివరకు 490 ఇల్లు పూర్తయినట్లు చెప్పారు. సకాలంలో హౌసింగ్ పేమెంట్లు ఇవ్వకపోవడంతో పేదలు ఇల్లు నిర్మించలేకపోతున్నారని సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. నిబంధనల మేరకు పేమెంట్లు ఇస్తున్నట్లు ఏఈ సమాధానం ఇవ్వగాఅందుకు సంతృప్తి చెందని ఎంపీపీ, ఇతర సభ్యులు సక్రమంగా పనిచేయని ఏఈ రవికుమార్‌ను సరెండర్ చేయటానికి మండల పరిషత్తు సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో చౌడువాడ పరిసర 10 గ్రామాల ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. చౌడువాడలో సుమారు 3000 కనెక్షన్‌లు ఉన్నాయని, పవర్ లోడ్ ఎక్కువై ప్రతిసారీ ట్రిప్ అవుతుందని, దీన్ని సరి చేయడానికి విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండాలని సర్పంచ్ దాడి ఎరుకు నాయుడు కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కె.శచిదేవి, తహశీల్దారు రమేష్‌బాబు, ఈవోపిఆర్డి ప్రసాద్, వ్యవసాయ అధికారి సోమశేఖర్, మండల ఇంజనీర్ బాలాజీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అధికారిని ప్రశ్నిస్తున్న ఎంపిపి జగన్మోహన్

ఆధారాలుంటేనే ఓటు తొలగింపు

జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ

ప్రజాశక్తి-అనకాపల్లి

ఓటును తొలగించాలంటే స్పష్టమైన పూర్తి ఆధారాలు ఉండాలని జిల్లా అదనపు ఎన్నికల అధికారి, డిఆర్ఓ పి.వెంకటరమణ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి ఏజెంట్ కచ్చితంగా ఆ బూత్‌లో ఓటరై ఉండాలన్నారు. బిఎల్ఓ వెంట రాజకీయ పార్టీల వాళ్లు, వాలంటీర్లు వెళ్ళరాదని కోరారు. ఓటు రద్దు చేయడానికి కుటుంబ సభ్యుల సంతకంతో ఫారమ్-7 తప్పక తీసుకోవాలని సూచించారు. ఆధార్ నెంబర్ లేకపోయినా నివాసమున్న చోట బ్యాంక్ ఎకౌంటు, గ్యాస్ నెంబర్, ఎలక్ట్రిక్ బిల్లు మొదలైన వాటితో ఓటు నమోదు చేసుకోవచ్చని చెప్పారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ లక్ష్మీదేవి, డిటి రవికుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు గొర్లె సూరిబాబు (వైసిపి) ఎస్‌వివి రామచంద్రరావు (బిఎస్‌పి), బొలిశెట్టి శ్రీనివాసరావు (టిడిపి), కొణతాల హరినాధ బాబు (ఆప్) డి.సంతోష్ (కాంగ్రెస్), సి.నాగేశ్వరరావు (బిజెపి) పాల్గొన్నారు.

ఎరువులు అందజేస్తున్న సర్పంచ్ నూకరాజు

రైతులకు ఎరువులు పంపిణీ

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : మండలంలోని వాడ్రాపల్లి రైతు భరోసా కేంద్రం వద్ద బుధవారం రైతులకు ఎరువుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు మాట్లాడుతూ గత రెండు రోజుల్లోగా ఆశాజనకంగా వర్షాలు కురవడంతో రైతులకు కావలసిన ఎరువులు ఆర్‌బికె కేంద్రంలో సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. సకాలంలో వచ్చి వాటిని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ తులసి పాల్గొన్నారు.

డైట్‌లో డీప్ లెర్నింగ్ కోర్స్ లైవ్ ప్రాజెక్ట్స్

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక డైట్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో డేటా ప్రో ఆధ్వర్యంలో రెండు వారాలు పాటుగా జరిగిన డీప్ లెర్నింగ్ కోర్స్, లైవ్ ప్రాజెక్ట్స్ బుధవారం ముగిసింది. దీనిలో సిఎస్ఇ ఫైనల్ ఇయర్ విద్యార్థులకి విస్తృతంగా డీప్ లెర్నింగ్ అల్గోరిథమ్స్‌పై అవగాహనా కల్పించి వివిధ ప్రాజెక్ట్స్ రూపొందిచడం జరిగింది. ఈ సందర్భంగా సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ కె.సుజాత మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా డీప్ లెర్నింగ్ ఎన్నో సమస్యలను పరిష్కరిస్తూ మనుషులు తీసుకున్న నిర్ణయాలు కంప్యూటర్ తీసుకొనే సామర్థ్యం కలిగి ఉందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.వైకుంఠరావు మాట్లాడుతూ ఈ కోర్స్ వలన విద్యార్థులు లైవ్ ప్రాజెక్టులను రూపొందిచగలిగే సామర్థ్యాన్ని పెంపొందించుకోగలిగారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్స్ డాక్టర్ పార్వతి, అసోసియేట్ డీన్ కృష్ణ నాగ్, వివిధ విభాగాధిపతులు, కళాశాల బృందం పాల్గొన్నారు.

కలాం సేవలు దేశానికి గర్వకారణం

ప్రజాశక్తి-అనకాపల్లి : మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు గర్వకారణమని ఏఎంఏఎల్ కళాశాల ప్రిన్సిపాల్ జయబాబు అన్నారు. అబ్దుల్ కలాం తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా బుధవారం అబ్దుల్ కలాం సేవా సంస్థ వ్యవస్థాపకులు ఆళ్ళ ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అమ్ములోజు శ్రీను, అబ్దుల్ కలాం సేవా సంఘం సభ్యురాలు గంగలకుర్తి భాగ్యలక్ష్మి ఆధ్వర్యాన కళాశాల ప్రాంగణంలో కలాం విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల ఓల్డ్ విద్యార్థి అప్పారావు, సంఘం సభ్యులు నరిసే చిరంజీవి, ఉప్పల సాయి, చింతా లక్ష్మణరావు, మల్ల భోగ లింగం, డొక్కరి మోహన్, ఉప్పల పవన్ శ్రీరామ్, శ్రీకాంత్, మల్ల పద్మ, బొబ్బిలి గోవిందరాజు, బండి అప్పారావు, వాసుపల్లి తాతయ్యలు పాల్గొన్నారు.

బిఎల్‌ఒ సర్వే నిష్పక్షపాతంగా జరగాలి

డిఆర్‌ఒతో మాట్లాడుతున్న మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి-అనకాపల్లి

బూత్ లెవెల్ అధికారుల సర్వే నిష్పక్షపాతంగా నిర్వహించాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణను కోరారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం అయ్యన్నపాత్రుడు డిఆర్‌ఓను కలసి మాట్లాడారు. జులై 21 నుండి ఓటర్ సర్వే మొదలైనప్పటికీ నేటికీ కొంతమంది బిఎల్వోలు బూత్‌లకు వెళ్లి సర్వే చేయట్లేదని ఫిర్యాదు చేశారు. కొంతమంది నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని, ఇంకొంతమంది ట్యాబ్‌లో కాకుండా మాన్యువల్‌గా నమోదు చేస్తున్నారని తెలిపారు. కొందరు రోజుకు 5,10,20 ఓట్లు సర్వే చేస్తున్నారని, ఇలా అయితే ఎప్పటికి పూర్తవుతుందని ప్రశ్నించారు. బిఎల్‌ఒలకు సరైన ఆదేశాలిచ్చి ఆగస్టు నాటికి సర్వే పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్ల సురేంద్ర, లాలం కాశీనాయుడు, సబ్బవరపు గణేష్, ఆర్‌వై పాత్రుడు, అల్లు సోమునాయుడు, భానుచందర్ పాల్గొన్నారు.

జీరో డోర్ నెంబర్‌పై 2640 ఓట్లు నమోదు

అనకాపల్లి : అనకాపల్లి నియోజకవర్గంలో జీరో డోర్ నెంబర్‌పై 2640 ఓట్లు నమోదు చేశారని మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గంలో 20మంది బిఎల్‌ఓలు విధులలో అలసత్వం వహిస్తున్నారని, ఓటరు వెరిఫికేషన్‌లో పాల్గొనని బిఎల్‌ఓలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటరు వెరిఫికేషన్ పక్షపాతం లేకుండా జరపాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కొణతాల శ్రీనివాసరావు, పచ్చికూర రాము, కర్రి బాబీ, తలారి కాశీ నాయుడు, నందారాపు సూరిబాబు, గంగా శ్రీను, రాకోటి అప్పారావు, కరణం రమణ, గంటా సత్య రామకృష్ణ, పట్నాల బుజ్జి పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటర్ సర్వే

ప్రజాశక్తి-దేవరాపల్లి

ఇంటింటా ఓటర్ సర్వేను పకడ్బందీగా చేపడుతున్నామని తహశీల్దారు ఎం.లక్ష్మి అన్నారు. మండలంలోని ఎం. అలమండ పోలింగ్ స్టేషన్ నెంబర్ 167లో ఇంటింటా ఓటర్ సర్వేను బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఓటర్ జాబితాలో తప్పొప్పులను సరి చేసేందుకు వచ్చే నెల 21 వరకు ఈ సర్వే చేస్తామన్నారు. ఇందులో నిర్లక్ష్యం వహించకుండా బిఎల్వోలు పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఆమె వెంట ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎం లక్ష్మి, ఎంపీటీసీ పోతల వెంకట్రావు తదితరులు ఉన్నారు.

పలుచోట్ల విస్తారంగా వర్షం

దెబ్బతిన్న రోడ్డును పరిశీలిస్తున్న జెడ్పీటీసీ

ప్రజాశక్తి -గొలుగొండ:మండలంలోని పుత్తడిగైరంపేట పంచాయతీ పిఎన్‌డిపాలెం గ్రామానికి వెళ్లే రహదారి ఉధృతంగా కురుస్తున్న వర్షానికి కొట్టుకు పోయింది. గ్రామ సర్పంచ్ పత్తి రమణ మాట్లాడుతూ, ఈ రహదారి కొట్టుకుపోవడంతో పిఎన్‌డిపాలెంతో పాటు పెసరాడ, నాగేంద్రపాలెం, దిబ్బలూరు తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయన్నారు. బుధవారం గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు కొట్టుకుపోయిన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ, ఈ రోడ్డు కొట్టుకుపోవడంతో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయన్నారు. ఈ సమస్య అత్యవసర సమస్యగా పరిగణించి ఎమ్మెల్యే ధృష్టికి తీసుకువెళ్లడంతో పాటు ఎన్ఆర్ఇజిఎస్ పిడి, కలెక్టర్‌తో మాట్లాడి నిధులు మంజూరు చేసి సమస్య పరిష్కరించేలా కృషి చేస్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు.

పాఠశాల ఆవరణలో వర్షపు నీరు

ఎస్:రాయవరం:మండలంలో సర్వసిద్ధి ప్రభుత్వ పాఠశాలలోనికి వర్షపు నీరు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బుధవారం ఉదయం భారీగా కురిసిన వర్షానికి నీరు బడిలోనికి చేరడంతో చిన్న పిల్లలు పాఠశాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలోకి చేరిన నీరు దిగువ ప్రాంతానికి వెళ్ళేటట్లుగా అధికారులు దృష్టి చూపాలని తల్లిదండ్రులు కోరారు.

-గ్రామాలకు నిలిచిన రాకపోకలు

కోటవురట్ల:మండలంలో బుధవారం ఓ మోస్తరు వర్షం కురిసింది. మండల వ్యాప్తంగా ఉదయం నుండి వర్షం కురియడంతో ప్రధానంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు అవస్థలు పడ్డారు. వర్షానికి పందూరు ఘాట్ రోడ్డు వద్ద నీరు నిలవడంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షం వరి నారుమడులకు ఎంతో ఉపయోగమని రైతులు ఆనందంగా వ్యక్తం చేస్తున్నారు.

కోటవురట్ల:ఇటీవల కురుస్తున్న వర్షాలకు పందూరు ప్రాంతానికి రాకపోకలు బుధవారం నుండి బంద్ అయ్యాయి. వరాహనది పొంగడంతో తాత్కాలికంగా నిర్మించిన వంతెన కొట్టుకు పోవడంతో గ్రామస్తులు, విద్యార్థులు అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. పొందూరు గ్రామానికి సంబంధించి విద్యార్థులు దార్లపూడి పాఠశాలలకు వెళ్లాలంటే పాత రోడ్డు మీదుగా పది కిలోమీటర్లు అదనంగా ప్రయాణించి పాఠశాలకు చేరుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. రామచంద్రపురం గ్రామస్తులు పందూరు సచివాలయానికి రావాలన్న అవస్థలు తప్పదు. అదేవిధంగా గ్రామస్తులు మండల కేంద్రానికి చేరుకునేందుకు ఇబ్బందులు పడాల్సిందే. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబురావు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పందూరు గ్రామాన్ని పర్యటించారు. జూలై నెలలో పందూరు వంతెన పనులు ఎట్టి పరిస్థితుల్లో నైనా ప్రారంభిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఇప్పటికైనా నాయకులు స్పందించి అసంపూర్తిగా ఉన్న వంతెన నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని ఆయా ప్రాంత వాసులు కోరుతున్నారు.

నక్కపల్లి:మండలంలోని బుధవారం ఉదయం మోస్తరు వర్షం కురిసింది. దీంతో, రోడ్లపై వర్షపు నీరు ప్రవహించింది. ఆ సమయంలో రోడ్డుపై రాకపోకలు సాగించేందుకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షం నారుమడులకు ఊపిరి నిస్తుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

నక్కపల్లిలో రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

పాఠశాల వద్ద చేరిన వర్షపు నీరు

సచివాలయాల్లో సిబ్బంది కొరత

ప్రజాశక్తి-కోటవురట్ల:గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయాల్లో సిబ్బంది కొరత ఏర్పడింది. సచివాలయాల్లో ప్రధానంగా ఉండాల్సిన డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్ల కొరత వేధిస్తోంది. పందూరు, కొడవటిపూడి, వెంకటాపురం సచివాలయాల్లో డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్లు లేరు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో సిబ్బంది కొరత కారణంగా ఏఎన్ఎం, మహిళా పోలీసులు, హార్టికల్చర్ సిబ్బందిని వాడుకోవలసిన పరిస్థితి నెలకొంది. రాజుపేట,చౌడువాడ, పందూరు, కొడవటిపూడి, కె.వి.పురం, ఎండపల్లి, గ్రామాలకు ఒక కార్యదర్శి మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సిబ్బంది కొరత తీర్చాలని ఆయా ప్రాంత వాసులు కోరుతున్నారు.

సన్మానిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు

లోకా లోవరాజు నియామకం

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: తెలుగు యాదవ మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నర్సీపట్నానికి చెందిన ప్రముఖ న్యాయవాది లోకా లోవరాజు యాదవ్ నియమితులయ్యారు. ఇటీవల విజయవాడలోని క్యూ వన్ హెూటల్ లో జరిగిన సమావేశంలో తెలుగు యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కోన గురవయ్య యాదవ్ లోవరాజు నియామకాన్ని ప్రకటించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని బుధవారం టివైఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గురవయ్య యాదవ్ లోవరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా లోకా లోవరాజు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఇటువంటి బాధ్యతను అప్పగించినందుకు మహాసభ రాష్ట్ర అధ్యక్షునికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు యాదవ మహాసభ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. త్వరలోనే జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీల నియామకం చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈగల వెంకట అప్పారావు(బంకు అప్పారావు) , పిల్లా వెంకటేశ్వరరావు, పల్లా కృష్ణ, మురుకుర్తి ఈశ్వరరావు, బర్ల కృష్ణంరాజు, ఈగల రమణ, నమ్మి రాజబాబు, మొల్లి గోవింద, సబ్బి నూకరాజు, పట్నాల శ్రీను పాల్గొన్నారు.

జన సేన నేతకు శుభాకాంక్షలు

ప్రజాక్తి-మాడుగుల:జన సేన పార్టీ నాయకులు బోలిసెట్టి సత్యనారాయణకు మండల పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు.ఆయన గృహానికి చేరుకుని శుభాకాంక్షలు తెలిపి మెమెంటో అందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నేతలు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని నాలుగు పంచాయతీల్లో 4 వాలంటీర్ల పోస్టుల భర్తీకి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు బుధవారం ప్రకటనలో తెలిపారు. నక్కపల్లి -1(ఎస్సీ జనరల్),పెద్ద తీనార్ల - 1(బీసీ జనరల్), నెల్లిపూడి - 1 (జనరల్), వేంపాడు - 1(ఎస్సీ మహిళ) ఈ నాలుగు పంచాయతీల్లో వాలంటీర్ల పోస్టులు భర్తీ చేసేందుకు గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. ఆన్లైన్ లో 26, 27 తేదీల్లో దరఖాస్తులు స్వీకరణ, 28న దరఖాస్తులు పరిశీలన, 29న మౌఖిక పరీక్ష, 30న వాలంటీర్ల ఎంపిక వివరాలు తెలియచేయడం, 31 న నియామకం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.నిబంధనల మేరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు .

కుక్కలను నియంత్రించాలి

ప్రజాశక్తి-రోలుగుంట:మండలంలో కొవ్వూరు గ్రామంలో పశువుల పాకల వద్ద లేగదూడలను, కోళ్లను కుక్కలు కరిచి చంపి తినేస్తున్నాయని గ్రామానికి చెందిన బంటు రాజు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ కార్యదర్శి, మండల అధికారులు స్పందించి కుక్కలను పట్టుకొని ఇతర ప్రాంతాలకు తరలించాలని కోరారు. అదే విధంగా అనపర్తి రాజు అనే వ్యక్తిని రాత్రి నిద్రలో ఉండగా నడుముపై కరిచి వేశాయన్నారు.

నినాదాలు చేస్తున్న గిరిజనులు

కొనసాగిన రిలే దీక్షలు

ప్రజాశక్తి-కోటవురట్ల:అణుకు గిరిజన గ్రామానికి పాఠశాల, రహదారి సౌకర్యం కల్పించాలని గిరిజనులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు 20వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో పాల్గొన్న జిల్లా సిపిఎం నాయకులు అప్పలరాజు మాట్లాడుతూ, గిరిజనులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు.

సబ్సిడీపై గడ్డి కోత యంత్రాలు

ప్రజాశక్తి-మాడుగుల:సబ్సిడీపై గడ్డి కోత యంత్రాలు సరఫరా చేస్తామని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు చిట్టి నాయుడు తెలిపారు. యంత్రం ధర రూ.33,970లకు గాను 13588 రూపాయల సబ్సిడీ పోను రైతు రూ.20,382లు చెల్లించాలని తెలిపారు. ఇప్పటికి చీడికాడ మండలం నుండి 20 దరఖాస్తులు స్వీకరించామని, ఆసక్తి గల రైతులు పశు వైద్యశాలలు లేదా రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చిట్టి నాయుడు కోరారు.

కొద్దిపాటి వర్షానికే జలమయం

-ఇదీ మండల పరిషత్ కార్యాలయం వద్ద రోడ్డు పరిస్థితి-పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-కోటవురట్ల:మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉండే ప్రధాన రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ రహదారి గుండా పాఠశాలలకు, కాలేజీలకు, డిగ్రీ కాలేజీలకు విద్యార్థులు, వివిధ పనులపై ప్రయాణికులు, ఉద్యోగులు, రైతులు రాకపోకలు సాగిస్తుంటారు. చిన్నపాటి వర్షానికి ప్రధాన రహదారిపై నీళ్లు నిలిచి చెరువును తలపిస్తుంది.వర్షం కురిసినప్పుడు నిలిచిన నీరు రోజుల తరబడి చెరువును తలపిస్తూ ఉండి పోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అయినా ఇటు పంచాయతీ, మండల పరిషత్ అధికారులు, ఆర్అండ్‌బి అధికారులు నోరు మెదపక పోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, మహిళలు వివిధ పనులపై రోడ్డు మార్గంలో వచ్చే పాదచారులు పై మురుగు తూలడంతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఏదో మారుమూల ప్రదేశం కాదు మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఇటువంటి పరిస్థితి పరిష్కరించకపోవడం దారుణమని పలువురు ఆవేన వ్యక్తం చేస్తున్నారు.ఒకరోజు చిన్న జల్లు పడిందంటే పది రోజులు వరకు నీరు చెరువును తలపిస్తూ రోడ్డుపైనే నిల్వ ఉంటుంది. అటువైపు జిల్లా స్థాయి అధికారులు నిత్యం తిరుగుతున్నా పట్టించుకోలేదని మండల వాసులు ఆవేదన చెందుతున్నారు. నిల్వ ఉన్న నీళ్ల సైతం దుర్గంధం వెదజల్లుతోంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్లపై నిలిచిన నీరు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:మండలంలో హైవేను అనుకొని ఉన్న దుకాణాలు, షాపులు, దాబాల యాజమానులు సమయపాలన పాటించాలని నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అప్పన్న సూచించారు.అడ్డరోడ్డులో సర్కిల్ ఆఫీస్‌లో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ, దాబాలు, షాపుల ఎదుట వాహనాలు నిలపడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. దాభాలలో మద్యం సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుని, కేసు నమోదు చేస్తామన్నారు. నిర్ణీత సమయంలో దుకాణాలు మూసివేయాలని సూచించారు.ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పి.ప్రసాదరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ

బిజెపి ప్రోద్బలంతోనే మణిపూర్ మారణకాండ

ప్రజాశక్తి-తగరపువలస : బిజెపి ఫాసిస్టు ప్రభుత్వం తన రహస్య కార్పొరేట్ అజెండా అమలులో భాగంగానే మణిపూర్‌లో మారణకాండ జరుగుతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు విమర్శించారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ ఏరియా సమితి సమావేశంలో మాట్లాడుతూ, కీలకమైన సరిహద్దు రాష్ట్రంలో మారణహోమంపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నా అక్కడ రాష్ట్రంలోనూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాలకు పట్టకపోవడం దుర్మార్గమన్నారు.సమావేశంలో పార్టీ నాయకులు ఎం అప్పలరాజు, అల్లు బాబూరావు, కె రాంబాబు, టి సోమరాజు పాల్గొన్నారు

వచ్చేనెల 16న బస్సుయాత్ర

'రాష్ట్రాన్ని రక్షించండి - దేశాన్ని కాపాడండి' నినాదంతో వచ్చేనెల 16 నుంచి సెప్టెంబర్ 6 వరకు సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త బస్సుయాత్ర చేపడుతున్నట్లు పైడిరాజు తెలిపారు. 16న ఉదయం 10గంటలకు విశాఖ కూర్మన్నపాలెం స్టీల్‌ప్లాంట్ ప్రధానద్వారం నుంచి బస్సుయాత్ర ప్రారంభమౌతుందన్నారు.

న్యాయవాదుల నిరసన

గాజువాక : మణిపూర్ హింసాకాండపై సమగ్ర న్యాయవిచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఇండియన్ లాయర్స్ అసోసియేషన్, గాజువాక బార్ అసోసియేషన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బుధవారం మణిపూర్ ఉదంతాలను నిరసిస్తూ గాజువాక కోర్టు కాంప్లెక్స్ వద్ద న్యాయవాదులు ధర్నా నిర్వహించారు. అఖిల భారత న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎవి.లెనిన్ మాట్లాడుతూ మణిపూర్‌లో మారణహోమం, మహిళలపై అఘాయిత్యాలకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ధర్నాలో గాజువాక బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కెవి.స్వామి, బివిఎం.కృష్ణ, సీనియర్ న్యాయవాదులు వెన్నెల ఈశ్వరరావు, పట్టాభి రామారావు, ఎస్.రమణబాబు, సోమేశ్వరరావు, కెఎస్ఎన్.మూర్తి, పురుషోత్తం, జి.రామకృష్ణ, మహిళా న్యాయవాదులు యశోధర వేదమణి, ఆదిలక్ష్మి, కె. రాజ్యలక్ష్మి, ఎ.సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

గోపాలపట్నం: మణిపూర్‌లో మహిళలపై దాడులు, అత్యాచారాలకు బిజెపి ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఐద్వా గోపాలపట్నం శాఖ ప్రధానకార్యదర్శి ఎస్.విజయలక్ష్మి డిమాండ్‌చేశారు. బుధవారం గోపాలపట్నం సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన మహిళా సదస్సుకు అధ్యక్షత వహించిన ఐద్వా శాఖ అధ్యక్షురాలు వి.ప్రభావతి మాట్లాడుతూ, ఈనెల 28 నుంచి విశాఖలో నిర్వహించే ఐద్వా మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఐద్వా నేతలు ఎస్ సత్యవేణి, పి.ముత్యాలమ్మ ,పి పోలమ్మ, కె.అనసూయ, లీలావతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐద్వా నాయకులు

అదాని, అంబానీలకు దోచిపెట్టేందుకే మత విద్వేషాలు

ప్రజాశక్తి-ఉక్కునగరం, విశాఖ

75 ఏళ్ల స్వతంత్ర ఫలాలను, దేశ సంపదను అదాని, అంబానీలకు దోచిపెడుతున్న బిజెపి పాలకులు దేశ ప్రజల దృష్టిని మరల్చేందుకే మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు విమర్శించారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ కూర్మన్నపాలెం కూడలిలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు బుధవారం నాటికి 895వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో స్టీల్‌ప్లాంట్ ట్రాఫిక్ విభాగ కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, వరసాల శ్రీనివాసరావు, కోటేశ్వరరావు మాట్లాడుతూ, గడిచిన తొమ్మిదేళ్లలో కేంద్రంలోని బిజెపి పాలకులు కోట్లాది మందిని దారిద్ర్య రేఖకు దిగువకు నెట్టారని, ఈ విషయాన్ని ప్రపంచం మొత్తం గమనిస్తోందని చెప్పారు. బిజెపికి ఇవే చివరి ఎన్నికలు కాగలవన్నారు. ప్రజల పోరాటాల ద్వారా సాధించుకున్న దేశ ప్రజల సొత్తు విశాఖ ఉక్కు అని, ఇది ఎవరి అబ్బ సొత్తు కాదని, ఈ పరిశ్రమను నిర్వీర్యం చేయాలని ప్రయత్నించిన వారంతా అధోగతి పాలయ్యారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ విభాగం కార్మికులు ఎస్.గోవిందరావు, జి.విశ్వేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, వి.రమణ, గంటా రామారావు, ఎస్.ఈశ్వరరావు, రంగయ్యనాయుడు, సంతోష్, పి.వి.రమణ, సలాది శ్రీను, రామన్న పాల్గొన్నారు.

వాలంటీర్ మోసం

పాసు పుస్తకం చేయిస్తానని

పోలీసులకు బాధితురాలి ఫిర్యాదు

ప్రజాశక్తి-రోలుగుంట: పాసుపుస్తకం చేయిస్తానని వాలంటీర్ మోసం చేశాడని మండలంలోని కొంతలం గ్రామానికి చెందిన కేశరపూడి లక్ష్మీ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆమె విలేకర్లకు తన గోడును వెల్లడిసుకుంఇ. తన భూమి 29 సెంట్లకు పట్టాదారు పాసు పుస్తకం చేయడం కొరకు గ్రామానికి చెందిన వాలంటీర్ గరగి నూకరాజుకు కొంత సొమ్ము ఇచ్చానని తెలిపింఇ. ఇప్పటికి పాసు బుక్ చేయలేదని, ఈ విషయాన్ని అడగ్గా దుర్భాషలాడి తనను కొట్టాడని విలేకర్లకు తెలిపింది. ఈ విషయాన్ని పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపింది. 0.29 సెంట్ల భూమికి సబంధించి డాక్యుమెంట్ గ్రామానికి చెందిన వాలంటీర్ నూకరాజుకు నాలుగు సంవత్సరాల క్రితం ఇచ్చానని, ఇందుకుగాను ఒకసారి రూ.20వేలు, మరొకసారి రూ.18వేలు పాస్ బుక్ నిమిత్తం ఇచ్చానని తెలిపింది.ఎన్ని సార్లు అడిగినా పుస్తకం అయ్యిందని, తీసుకువస్తానని ఆయన మభ్యపెట్టాడని పేర్కొంది. ఈ విషయాన్ని వీఆర్వోను, విఆర్ఎను అడగ్గా అసలు పాసు బుక్ కోసం తహశీల్దార్ కార్యాలయంలో అప్లై చేయలేదని తెలియజేయడంతో బుధవారం వాలంటీర్ ఇంటికి వెళ్లి ప్రశ్నించానని తెలిపింది. తానిచ్చిన డబ్బులు ఇవ్వాలని అడగ్గా ఇచ్చినట్లు ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని సమాధానం చెప్పడంతో పాటు దుర్భాషలాడి కొట్టాడని ఆమె తెలిపింది. అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరింది.

బాధితురాలు లక్ష్మి

సచివాలయం సందర్శన

ప్రజాశక్తి -కోటవురట్ల: మండల కేంద్రంలోని సచివాలయాన్ని బుధవారం రెవిన్యూ డివిజనల్ అధికారి వెంకట జయరాం సందర్శించారు. సచివాలయ పరిధిలో జరుగుతున్న ప్రధానంగా జగనన్న భూ సర్వే వివరాలు, ఓటర్ ధ్రువీకరణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో జగనన్న భూ సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. ఓటర్ ధ్రువీకరణ పట్ల నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు.

సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్‌డిఒ జయరాం

దొంగ ఓట్లను తొలగించాలి

మాజీ మంత్రి అయ్యన్న

ప్రజాశక్తి -నర్సీపట్నంటౌన్: ఈనెల 21 నుండి చేపట్టిన ఓటర్ నమోదు ప్రక్రియ ద్వారా ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మీడియాకు పంపించిన వీడియోలో మాట్లాడుతూ, నియోజకవర్గంలో చాలా బూత్‌లలో ఓటర్ తనిఖీ పూర్తికాలేదని, ఎందుకు జరగలేదో అందుకు గల కారణాలు జిల్లా కలెక్టర్ తెలుసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఆవశ్యకత చాలా ప్రధానమన్నారు. మున్సిపాలిటీలోని పంచాయతీల్లో ఇంటి నెంబర్ లేకుండానే నాలుగు లక్షల పదహారు వేల దొంగ ఓట్లు నమోదు అయ్యాయని, వీటిని తొలగించాలన్నారు. ఇటువంటి దొంగ ఓట్లు ఉన్నప్పుడు ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు ఏ విధంగా ఎన్నికల్లో విజయం సాధిస్తారని తెలిపారు.దొంగ ఓట్లు నమోదు చేసిన వారిని, ప్రోత్సహించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఓటరు తనిఖీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అన్నారు.

పొడ తెగులుపై అప్రమత్తంగా ఉండాలి

పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం

ప్రజాశక్తి-నక్కపల్లి : నారుమడులలో పాము పొడ తెగులు తొలిదశలో వ్యాపించి ఉందని , నివారణకు యాజమాన్య పద్ధతులు పాటించాలని ఎలమంచిలి వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎ.అప్పలస్వామి సూచించారు. మండలంలోని బుధవారం గుల్లిపాడు, డొంకాడ, గొడిచర్ల గ్రామాలలోని వరి నారుమడులను క్షేత్ర పర్యటనలో భాగంగా శాస్త్రవేత్తల బృందం పర్యటించింది. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఏ అప్పలస్వామి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సంయుక్త సహకారంతో వ్యవసాయ అధికారి కె. ఉమా ప్రసాద్, బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్, ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ రామడుగు ప్రవీణ్, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వి.తులసీ మణి లతో కూడిన బృందం వరి నారుమడులను పరిశీలించారు. వరి నారుమడులలో గుంపులు గుంపులుగా నారుమడి చనిపోతుందని, మొదలు కుళ్ళి ఎండిపోయినట్లుగా ఉంటుందని, ఇది పొడ తెగులు లక్షణమని రైతులకు అవగాహన కల్పించారు. ఈ తెగులు ఉధృతి పెరగకుండా నారుమడి కాపాడుకోవడం కోసం వెంటనే రైతులు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. లీటర్ నీటికి 2 మిల్లీ లీటర్ల చొప్పున హెక్సాకొనజోల్ మందును కలిపి, ఒక ఎకరా నారుమడికి కనీసం ఒక ట్యాంకి పిచికారి చేయాలని సూచించారు. తద్వారా తెగులును అదుపులోకి తీసుకురావచ్చు అని అన్నారు. ఇప్పటికే 15 రోజులు దాటిన నారుమళ్లలో అంబటి కాడ, తుంగ వంటి గడ్డి జాతి కలుపు మొక్కలు నియంత్రణకు బిస్ ఫైరీబ్యాక్ సోడియం కలుపు మందును ప్రతి పది లీటర్ల నీటికి 5 మిల్లీలీటర్ల చొప్పున కలుపుకొని ఐదు సెంట్ల నారుమడిలో ఒక ట్యాంకు చొప్పున పిచికారి చేస్తే అన్ని రకాల కలుపు మొక్కలు చనిపోతాయన్నారు. వరి నారు ఎదుగుదల సరిగా లేనిచోట 19-19-19 పొడిమందును లీటర్ నీటికి 5 గ్రాములు చొప్పున కలుపుకుని ఒకసారి పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ అధికారులు సత్యనారాయణ, సురేంద్ర, రాజేష్, రజిత,రుఫీయా పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

అవగాహన కల్పిస్తున్న సిఐ

శ్రీ చైతన్యలో మొక్కలు నాటివేత

ప్రజాశక్తి -పాయకరావుపేట: స్థానిక వైజంక్షన్లోని శ్రీచైతన్య పాఠశాలలో హరిత భారత్ కార్యక్రమంలో భాగంగా శ్రీ చైతన్య ప్రిన్సిపల్ మాణిక్యాలరావు ఆధ్వర్యంలో బుధవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ పాలిన అప్పలరాజు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సిఐ, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, పచ్చదనం పెంచడానికి మొక్కలు నాటాలన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్కను నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్, ఆర్ఐ పి గోపి, ఏవో విజయ్, డీన్ విజయ్, బ్యాచ్ ఇంచార్జి లోవేష్, ప్రైమరీ ఇంచార్జ్ వేణిప్రియ, కల్పన, పిటిలు గణేష్, రాజు పాల్గొన్నారు.

28 వరకు కోస్తాంధ్రలో భారీ వర్షాలు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : భారత వాతావరణ శాఖ సూచన మేరకు బంగాళాఖాతంలో విస్తరించిన అల్పపీడనం ప్రభావంతో కోస్తా ఆంధ్ర అంతటా ఈ నెల 28వ తేదీ వరకు విస్తారంగా భారీ నుండి అతి భారీ వర్షపాతం సంభవించే అవకాశమున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. తహశీల్దార్లు, ఎంపిడిఒలు, ఇతర మండల స్థాయి అధికారులకు, సచివాలయ ఉద్యోగులు వారి వారి గ్రామాల్లో ఉండి ప్రజలకు ఎటువంటి అసౌకర్యమూ కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని విశాఖ కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున ఆదేశాలు జారీచేశారు. మొబైల్ కమ్యూనికేషన్ వ్యవస్థకు అంతరాయం కలగ కుండా చర్యలు తీసుకోవాలని మొబైల్ ఆపరేటర్లను ,నిత్యావసర సరుకులు,

జిల్లా యంత్రాంగం అప్రమత్తం

ఆయిల్, గ్యాస్ నిల్వలు తగిన స్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లో ఉన్న ఎన్‌డిఆర్ఎఫ్ బలగాలను అత్యవసర పరిస్థితులలో ఉపయోగించుటకు సన్నద్ధం చేశారు. ఇండియన్ నేవీ, కోస్ట్‌గార్డులలో ఉన్న రెస్క్యూ సిబ్బందిని కూడా సన్నద్ధం చేశారు. మత్స్యకారులు సముద్రములోకి వేటకు వెళ్లరాదని, ఇప్పటికే వెళ్లిన వారిని వెనుకకు రప్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ అధికారులను ఆదేశించారు.

కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు

వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటుచేశారు. జిల్లా కలెక్టరు కార్యాలయం 0891-2590100, 0891-2590102, జివిఎంసి కంట్రోల్ రూమ్ 1800-4250-0009/08912869106, రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం, విశాఖపట్నం 0891-2562977, రెవిన్యూ డివిజనల్ అధికారికార్యాలయం, భీమునిపట్నం : 08933-293990, తహశీల్దార్ కార్యాలయాలు ఉన్న సీతమ్మధార : 9849903824, విశాఖపట్నం రూరల్: 9100064940, పద్మనాభం:9100064935, భీమునిపట్నం: 80082057 34, ఆనందపురం :7569340226, గాజువాక : 9849903843,మహారాణి పేట: 9440151095, ములగాడ: 9494927475, పెందుర్తి : 9100064938, గోపాలపట్నం: 9441571485, పెదగంట్యాడ: 905915 7962లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేశారు.